




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 14 | కర్నూలు | గురువారం 06 ఫిబ్రవరి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో "సహోద్రా ఎంఎల్ఏ అభ్యర్థి " సంజయ్ గోయాల్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించిన ఏపీ ఎన్డీఏ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు














ఢిల్లీ (శ్రీచక్ర) అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా "సహ్యేద్ర అసెంబ్లీ"అభ్యర్థిగా సంజయ్ గోయల్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఆయనకు మద్దతుగా తెలుగువారు ఉన్న ప్రాంతాల్లో ఆత్మీయ సభ వేదికకు ముఖ్య అతిథిగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ కట్టర్ హాజరవ్వడం జరిగింది.ఏపీ నుండి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన బిజెపి, యువ నాయకులు చంద్రబాబు నాయుడు పాల్గొన్న సభకు హాజరవ్వడం జరిగింది.ఏపీ బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగు వాళ్ళ ఆత్మీయ సభా ఏర్పాట్లను ఢిల్లీ ఎలక్షన్ ఇన్ ఛార్జ్ శ్రీ చంద్ర శేఖర్ జీ , ఏపీ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ విష్ణు వర్ధన్ రెడ్డి అన్న, మాజీ ఎంఎల్ సి మాధవ్ అన్న, ఖీూా సంఘటన శాఖ రాయల్ శ్రీనివాస్ అన్న తో పాటు వారికి స్వాగతం పలకడం జరిగింది. ంజూ ఔఆం కూటమి తరపున ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థి సంజయ్ గోయల్ గెలుపు కోసం ముఖ్యమంత్రి చంద్ర బాబు గారు,జీజూ ఎన్డీఏ ఎంపీ లు రావడం జరిగింది. నంద్యాల జిల్లా ఎన్డీఏ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అక్క చంద్రబాబు నాయుడుకు సభా వేదిక పై కండువా కప్పి స్వాగతం పలకడం జరిగినది.ఏపీ ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరైన సభా వేదిక వద్ద బిజెపిలో నాకు అన్ని విధాల సలహాలు, సూచనలు ఇస్తూ ప్రోత్సహించిన నంద్యాల జిల్లా ఎన్డీఏ ఎంపీ, లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శ్రీమతి బై రెడ్డి శబరి అక్కను కలవడం పట్ల సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బ " జెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు సూచనలు మేరకు చంద్ర శేఖర్ జీ కి పొలిటికల్ స్పీచ్ రాయడం జరిగింది. అందుకు రమేష్ నాయుడు అన్న కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఏపీ బిజెపి యువ నాయకులుగా రాయల్ శ్రీనివాస్ అన్నతో పాటు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం పట్ల సంతోషంగా ఉందని, బిజెపి ఖచ్చితంగా గెలుపు సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలుగు వాళ్ళ ఆత్మీయ సభ ఏర్పాట్లు ఘనంగా నిర్వహించిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి అన్నకు, కార్యదర్శి రమేష్ నాయుడు, మాజీ ఎంఎల్ సి మాధవ్ అన్న కు బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## ఎపిలో ఎడ్యుకేషన్ మినిస్టర్స్ కాంక్లేవ్ కు అవకాశం కల్పించండి


### పిఎం శ్రీ పథకంలో మరో 1514 పాఠశాలలకు అవకాశం ఇవ్వండి
### పూర్వోదయ పథకం కింద రూ. 5,684 కోట్లు మంజూరు చేయండి
### కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు మంత్రి లోకేష్ విజ్ఞప్తి




న్యూఢిల్లీ:(శ్రీచక్ర) కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఈ ఏడాది ఆగస్టులో నిర్వహించబోయే అఖిల భారత విద్యా మంత్రుల సమ్మేళనం ను ఎపిలో ఏర్పాటుచేసే అవకాశం కల్పించాల్సిందిగా కోరారు. విద్యా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఎపి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వండి. విద్యారంగంలో కీలక సంస్కరణలపై చర్చించడానికి ఈ కాన్క్లేవ్ ఒక వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. గత ప్రభుత్వ ఆర్థిక దుర్వినియోగం, కేటాయించిన వనరులను తక్కువగా ఉపయోగించడం వల్ల ఎపిలో విద్యావ్యవస్థ కుంటుపడింది. దీనివల్ల మౌలిక సదుపాయాల అభివృద్ధితో సహా కీలక రంగాల్లో పెద్దఎత్తున బకాయిలు ఉన్నాయి. కెజిబివిలు, నైపుణ్య విద్య, ఎఉ ఆధారిత అభ్యాసం, నాణ్యత పెంపుదలకు కేంద్రం నుంచి ఎపికి నిధుల కేటాయింపులు పెంచండి.ఎపిలో ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి ప్రతి పంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేసి భరోసా కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అధిక బడ్జెట్ కేటాయింపు అవసరం. 2025-26 బడ్జెట్ లో ఎపికి అత్యధికంగా నిధులు కేటాయించాలని కోరారు.రాష్ట్రంలో పిఎం శ్రీ పథకం కింద ఏర్పాటైన పాఠశాలలు అద్భుతమైన పురోగతిని కలిగి ఉన్నాయి. ఈ కారణంగా తల్లిదండ్రులు, కమ్యూనిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు. వివిధ ప్రాంతాల నుంచి డిమాండ్ పెరుగుతోంది. పిఎం శ్రీ ఫేజ్ -1,2 లలో కలిపి ఎపిలో ప్రతిపాదించిన 2,369 పాఠశాలలకు గాను 855కు మాత్రమే మంజూరయ్యాయి. గతంలో సిఫార్సు చేసిన మిగిలిన 1,514 పాఠశాలలను ఫేజ్ ? 3 పిఎం శ్రీలో మంజూరు చేయండి.ఎపిలో ఉన్నత విద్య అభివృద్ధికి పూర్వోదయ పథకం కింద పెద్దఎత్తున సాయం అందించండి. యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.3,229 కోట్లు, రాష్ట్రంలో 37 ప్రభుత్వ కళాశాల భవనాల నిర్మాణానికి రూ.555 కోట్లు, ఇప్పటికే పనిచేస్తున్న డిగ్రీ కళాశాలల్లో క్లాస్ రూమ్స్, ల్యాబరేటరీలు, లైబ్రరీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి రూ.330 కోట్లు మంజూరు చేయండి. కర్నూలు అబ్దుల్ కలాం ఉర్దూ యూనివర్సిటీ, ఒంగోలు ఆంధ్రకేసరి యూనివర్సిటీల్లో భవన నిర్మాణాలకు చెరో రూ.50కోట్లు, రాష్ట్రంలో 10 మహిళా కళాశాలల ఏర్పాటుకు రూ.150 కోట్లు, రెండు మోడల్ డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు రూ.30కోట్లు, రూ. 250 కోట్లతో ఎఐ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు నిధులు కేటాయించండి. 4 మేజర్ యూనివర్సిటీల్లో ఇంక్యుబేషన్ హబ్ లను ఏర్పాటు చేసేందుకు రూ.20కోట్ల చొప్పున 80కోట్లు, హయ్యర్ ఎడ్యుకేషన్ ఫ్యాకల్టీ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ కు రూ.50కోట్లు, ఎంపిక చేసిన యూనివర్సిటీల్లో ఇంటర్నేషనల్ స్టూడెంట్ హాస్టల్స్ నిర్మాణానికి రూ.80కోట్లు, యూనివర్సిటీ హాస్టళ్లలో సౌకర్యాల మెరుగుదలకు రూ.180కోట్లు మంజూరు చేయండి. రీసెర్చ్, ఇన్నొవేషన్, అకడమిక్ ఎక్సలెన్స్ హబ్ గా ఎపిని తీర్చిదిద్దేందుకు పూర్వోదయ పథకం కింద మొత్తంగా రూ.5,684 కోట్లు మంజూరు చేయాల్సిందిగా మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు.

## మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే

మహాకుంభ్ నగర్(శ్రీచక్ర) : ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానం ఆచరించారు. 'మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే' అని భావిస్తున్నానని ఆయన తెలిపారు. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమైనట్లు' ఆయన చెప్పారు. ప్రధాని మోడీ పుణ్య స్నానం ఆచరిస్తున్నప్పుడు చేతిలో రుద్రాక్షమాల పట్టుకున్నారు. ముదురు కాషాయ రంగు జెర్సీ ధరించిన మోడీ మంత్రోచ్చాటన చేస్తూ సూర్యునికి, గంగకు ప్రార్థనలు చేశారు. 'ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాలో పాల్గొనడం దైవానుగ్రహమే. త్రివేణి సంగమం వద్ద కోట్లాది మందిఇతర భక్తుల వలె పుణ్య స్నానం ఆచరించాను. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమయ్యాను' అని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. 'గంగా మాత శాంతి, విజ్ఞత, మంచి ఆరోగ్యం, సమరస భావంతో అందరినీ ఆశీర్వదించుగాక' అని



మోడీ అన్నారు.ప్రధాని మోడీ త్రివేణి సంగమం వద్దకు అరైల్ ఘాట్ నుంచి ఒక పడవలో చేరుకున్నారు. ఆయన వెంట ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. మోడీ ఆ ప్రదేశానికి చేరుకునేటప్పుడు నదికి రెండు వైపుల బారులు తీరిన జనసమూహం చేతులు ఊపుతుండగా ఆయన ప్రత్యభివాదం చేశారు. పవిత్ర స్నానం ఆచరించిన తరువాత ప్రధాని మోడీ నదిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒక వేదికపైకి ఎక్కి హారతి సహా పూజాదికాలు నిర్వహించారు. ఆయన పవిత్ర నదులకు పాలు, పూలు సమర్పించారు. ఆయన త్రివేణి సంగమం వద్ద ఒక చీర కూడా సమర్పించారు. ఒక అర్చకుని మార్గదర్శకంలో ప్రధాని మోడీ ఆ ప్రక్రియలు నిర్వర్తించారు. కాగా, ప్రధాని పర్యటన కోసం భద్రతను కట్టుదిట్టం చేశారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు, ఉత్తర ప్రదేశ్ మిల్కీపూర్‌లో ఉప ఎన్నిక జరుగుతున్న రోజు ఆయన పర్యటన చోటు చేసుకున్నది.

## బంగారం ధరలు పరుగు

### రోజువారీగా వరుసగా పెరుగుదల
### ధర 86,240 రూపాయలకు చేరిక




న్యూఢిల్లీ,ఫిబ్రవరి5(శ్రీచక్ర) : బంగారం ధరలు ఆల్ టైం రికార్డు ధరకు చేరుకున్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై బుధవారం 1040 రూపాయలు పెరిగింది. దీంతో.. రికార్డ్ స్థాయిలో బంగారం ధర 86,240 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా950 రూపాయలు పెరిగి 78,100 నుంచి 79,050 రూపాయలకు ఎగబాకింది. బంగారం ధరలు పెరుగుతున్న తీరు చూస్తుంటే ఫిబ్రవరి నెలాఖరు నాటికే తులం బంగారం ధర 90 వేల మార్క్?ను దాటిపోవచ్చని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. గత పదిరోజుల్లో బంగారం ధర జనవరి 27, జనవరి 28, ఫిబ్రవరి 3న మాత్రమే తగ్గింది. మిగిలిన ఏడు రోజుల్లో ఫిబ్రవరి 2న బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. వరుసగా కాకపోయినా బంగారం ధరలు ఆరు రోజులు అమాంతం పెరిగి ప్రస్తుతం పసిడిని అత్యంత ప్రియమైందిగా మార్చేశాయి.జనవరి 27న హైదరాబాద్ మార్కెట్?లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 82,250 రూపాయలు. ఫిబ్రవరి 5న 86,240 రూపాయలు. పది రోజుల్లో 3990 రూపాయలు పెరిగింది. ఈ లెక్కన ఫిబ్రవరి ముగిసే లోపు బంగారం ధర 90 వేల మార్క్‌ను చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాకపోవచ్చు. 22 క్యారెట్ల బంగారం ధర కూడా ఇదే దారిలో వెళుతుండటం గమనార్హం. జనవరి 27న 22 క్యారెట్ల బంగారం ధర 75,400 రూపాయలు ఉండగా ఫిబ్రవరి 5న 79,050 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా పది రోజుల్లో 3650 రూపాయలు పెరిగింది. వెండి కూడా బంగారం పెరుతున్న తీరులో పెరుగుతుంది. ఫిబ్రవరి 4న కిలో వెండి ధర లక్షా 6వేలు ఉండగా, ఫిబ్రవరి 5న 1000 రూపాయలు పెరిగి లక్షా 7వేలు పలికింది.

## రాహుల్‌గాంధీ కాదు.. ఎన్నికల గాంధీ: కెటిఆర్ ఫైర్

హైదరాబాద్, (శ్రీచక్ర) కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి మాజీ మంత్రి కెటిఆర్ ఫైరయ్యారు. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ వంద శాతం అబద్ధమని మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం కెటిఆర్ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. కాంగ్రెస్.. హామీలు, ప్రకటనలన్నీ రాజకీయ నాటకాలేనని రుజువైందన్నారు."బీసీ డిక్లరేషన్‌పై కాంగ్రెస్‌కు స్పష్టత లేదు. నిన్న సమర్పించిన డేటాపై ప్రభుత్వానికి అవగాహన లేదు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం లేదని తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా యూటర్న్ తీసుకుంది. యూటర్న్ తీసుకుని కేంద్రంపై నెపం పెడుతున్నారు. రాహుల్‌గాంధీ తనపేరును ఎన్నికల గాంధీగా మార్చుకోవాలి" అని కెటిఆర్ దుయ్యబట్టారు. కాగా, నిన్న జరిగిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎస్సీ వర్గీకరణ, బీసీ డిక్లరేషన్ నివేదకలపై చర్చ పెట్టిన సంగతి తెలిసిందే.



## ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకించండి

### లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.
### అఖిలపక్ష కార్మిక సంఘాలు.

విశాఖపట్నం(శ్రీచక్ర) ,కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని దీన్ని యావత్ ప్రజానీకం, కార్మికవర్గం వ్యతిరేకించాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. కార్మికులకు నష్టం చేసేటటువంటి నాలుగు లేబర్ కోడ్స్ను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ రోజు విశాఖ నగరంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష కేంద్ర కార్మిక సంఘాలైన సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్టియుసి, సిఎఫ్టియుఐ, ఏపీఎఫ్టియు తదితర సంఘాల నాయకులు ఆర్కెఎస్వి కుమార్, జిఎస్జె అచ్యుతరావు,బి.నాగభూషణం, ఎన్.కనకారావు, దేవా లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి పెట్టిందన్నారు. నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ పేరుతో ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు ధారాధత్తం చేస్తుందన్నారు. మొన్న పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని ఈ బడ్జెట్లో కార్మికులకు రైతులకు వ్యవసాయ కార్మికులకు దళితులు గిరిజనులు మైనార్టీలకు సంబంధించిన ఏ విధమైన నిధులు కేటాయించలేదన్నారు. విద్యా, వైద్య రంగాలను పూర్తిగా విస్మరించారన్నారు. ఈ బడ్జెట్ ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు.మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్కోడ్లుగా మార్చి కార్మికులను యజమాన్యాలకు బానిసలుగా చేస్తుందన్నారు. ఈ లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు సమ్మె చేసే హక్కును సంఘం పెట్టుకొని హక్కును యాజమానితో బేరసార లాడే హక్కును కోల్పోతారన్నారు. ఈ లేబర్కోడ్స్ వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారు. కావున తక్షణమే నాలుగు లేబర్ కోర్సును విరమించుకోవాలని డిమాండ్ చేసారు.

## ఆగాఖన్ మృతి పట్ల సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం

హైదరాబాద్,ఫిబ్రవరి5(శ్రీచక్ర) :ప్రపంచ ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు, పద్మ విభూషణ్ గ్రహీత ఆగాఖాన్ (88) కన్నుమూశారు. ఆగాఖాన్ మృతి చెందిన విషయాన్ని ఆగాఖాన్ ఫౌండేషన్ ప్రకటించింది. పోర్చుగల్‌లోని లిస్బన్‌లో తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని ఆగాఖాన్ ఫౌండేషన్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. కాగా ఇస్మాయిలీ ముస్లింల ఆధ్యాత్మిక గురువు ఆగాఖాన్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. ఇస్మాయిలీ ముస్లింల వారసుడిగా ఆధ్యాత్మిక గురువుగా నియమితులైన కరీం అల్-హుస్సేనీ ఆగాఖాన్ మరణం మానవాళికి తీరని లోటని అన్నారు. గొప్ప సామాజిక వేత్త, మానవతావాదిగా ఆయన ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును అందుకున్నారని తెలిపారు. ఆగాఖాన్ నెట్ వర్క్ ద్వారా వివిధ దేశాల్లో ఆస్పత్రులు, విద్యా, సాంస్కృతిక సంస్థలను నెలకొల్పి మానవాళికి తన సేవలను అందించారని గుర్తు చేశారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
గురువారం 06 ఫిబ్రవరి 2025

# సంపాదకీయం

## సుప్రీం తీర్పుపైనే బిఆర్ఎస్ ఆశలు !

పార్టీలు మారడం తప్పే...ఒకపార్టీ నుంచి గెలిచిన వారు మరో పార్టీలోకి మారడం అన్నది సర్వసాధారణం అయ్యింది. రాజ్యంగం ప్రకారం కఠిన నిబంధనలు లేకపోవడంతో జంపింగ్ జిలానీలు ఉండనే ఉంటున్నారు. అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే దుంకేస్తున్నారు. ఇంతకాలంగా ఇది నడుస్తూనే ఉంది. తాజాగా తెలంగాణలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో లొల్లి మొదలయ్యింది. దీనిపై బిఆర్ఎస్ పోరాడుతూనే ఉంది. చివరకు సుప్రీంలో కేసు వేసింది. ఇంతకాలం ఎందుకు చర్య తీసుకో లేదని తాజాగా సుప్రీం ప్రశ్నించడంతో తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి ఆ పదిమందికి నోటీసులు ఇచ్చారు. లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలన్నారు. ఇదంతా ఒక ఎత్తయితే గతంలో ఎమ్మెల్యేను గంపగుత్తగా పార్టీలో చేర్చుకుని కాంగ్రెస్, టిడిపి, సిపిఐలను దెబ్బకొట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. తెలంగాణ పునరేకీకరణ పేరుతో నిస్సిగ్గుగా ఎమ్మెల్యేలను గోడదాటించారు. ఆనాడు వారి చేసివుండకపోయి వుంటే..ఇవాళ బిఆర్ఎస్ వాదనకు బలం ఉండేది. నిజాయితీ ఉండేది. కానీ తొమ్మిదన్నరేళ్ల పాలనలో చేయని అరాచకం లేదు. తెలంగాణ రావడం ఆ కుటుంబం కోసమే అన్నట్లుగా పాలన సాగించారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసి, అభివృద్ధి ముసుగేశారు. దాదాపు 7 లక్షల కోట్లు అప్పులుచేసిన పెద్దాయన ఇప్పుడు అసెంబ్లీ మొహం చూడడం లేదు. ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. కేవలం ఆయన కొడుకు, కూతురు, అల్లుడు మాత్రమే రాజకీయాలు నడుపుతున్నారు. అసెంబ్లీలో కూడా అబద్ధాలు చెప్పడం అలవాటు చేసుకున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఉప ఎన్నికలకు సిద్దంగా ఉండండి అంటూ కెటిఆర్ పార్టీ శ్రేణులకు లీకులు ఇస్తున్నారు. తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, తరవాత పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తిగా చతికిల పడ్డది. విజయం సాధించక పోవడంతో పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పదిమంది పోయారనని సరిపెట్టుకోవడానికి కూడా లేదు. గతంలో టిఆర్ఎస్ ఆడిన విధంగానే కాంగ్రెస్ కూడగా పాచికలు వేస్తోంది. బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్, బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు జారుకుంటున్నారు. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. అక్కడ జగన్ ఎన్ని విధాలుగా వేధించినా నేతలు, కార్యకర్తలు టిడిపిని వీడలేదు. కానీ బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. ఒక కటుఉంబం చేతిలో పార్టీ ఉండిపోయింది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడుతున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగు తున్న విచారణ, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేటిఆర్ నిత్యం ఏదో ఒక విధంగా అబద్దాల ప్రచారం అందుకున్నారు. తమ పదేళ్లలో చేయలేని పనులను ఇప్పుడు ప్రస్తావిస్తున్నారు. తమ దోపిడీ రాజ్యాన్ని ప్రజలు మరచి పోయేందుకు డ్రామాలు ఆడుతున్నారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించేందుకు సుప్రీంలో కేసు వేసి పోరాడుతున్నారు. పార్టీ మారడం నైతికంగా తప్పే. సుప్రీం దీనిని గుర్తించి తీర్పును ఇస్తే వచ్చే తరాలకు ఇది..ఓ గుణపాఠం కానుంది. ఇదంతా రానున్న వారం రోజుల్లో తేలుతుందా అన్నది చూడాలి. ఇకపోతే అసెంబ్లీ సమావేశాలకు ఇక్కడ కెసిఆర్, అక్కడ జగన్ హాజరు కావడం లేదు. ఇలా హాజరుకాని వారిని ఎమ్మెల్యేలగా ఎందుకు పరిగణించాలో కూడా చట్టంలో చెప్పలేదు. అందువల్ల దీనిపైనా చర్చ చేయాల్సి ఉంది. అసెంబ్లీకి ఎందుకురారో చెప్పడం లేదు. కెసిఆర్, జగన్ అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా ప్రజల్లో ఉండేందుకు వచ్చిన అవకాశాన్ని వదులుకున్నారు. త్వరలోనే పెద్ద బహిరంగ సభ పెట్టి కాంగ్రెస్‌ను కడిగి పారేస్తానని అంటున్నారు. అయితే ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థాయిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని కాంగ్రెస్ జోస్యం చెబుతోంది. బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని, దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు కారు దిగడం ఖాయమని ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ లో నలుగురు మాత్రమే ఉంటారని, మిగతా వారంతా బయటకు రావడం ఖాయమని గులాబీ నేతలను మానసికంగా కృంగదీసేలా మంత్రులు తమ వ్యాఖ్యలు ముమ్మరం చేస్తున్నారు. అయితే స్థానిక ఎన్నికల్లో బలాబలాలు ఎలా ఉంటాయన్నది చూడాలి. అలాగే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీం తీర్పు ఎలా ఉంటుందో చూడాలి.

# చోరీ కేసును ఛేదించిన పోలీసులు

-ముద్దాయి అరెస్టు
-47 తులాల బంగారు అభరణాలు
-కేజీ వెండి , రూ. 2.50 లక్షల నగదు రికవరీ
-మీడియా సమావేశంలో డిఎస్పీ ఉపేంద్ర బాబు వెల్లడి






మంత్రాలయం, ఫిబ్రవరి 5,(శ్రీచక్ర) : చోరీ కేసును మాధవరం పోలీసులు ఎట్టకేలకు ఛేదించి ముద్దాయిని అరెస్టు చేశారు. అలాగే అతని వద్ద నుండి 47 తులాల బంగారు ఆభరణాలు , కేజీ వెండి రూ. 2,50 లక్షల నగదు ను స్వాధీనం చేసుకున్నట్లు ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర బాబు వెల్లడించారు. బుధవారం మండల పరిధిలోని మాధవరం పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,రచ్చుమర్రి గ్రామానికి చెందిన మురారి శేషాద్రి శెట్టి కుటుంబ సభ్యులతో గత నెల 18వ తేదీన మహారాష్ట్రలోని తీర్థయాత్రలకు వెళ్లారని , తిరిగి వచ్చి చూస్తే ఇంటి తాళం పగల గొట్టి లాకర్ లో బంగారు , వెండి , నగదు దొంగతనం జరిగిందని జనవరి నెల 25 తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. ఫిర్యాదుదారుడు మేరకు కేసు నమోదు చేసుకుని క్లూస్ టీం , డాగ్ స్క్వాడ్ తో దర్యాప్తు చేపట్టామన్నారు. అందులో భాగంగా అదే గ్రామానికి చెందిన దొండు నాగేంద్ర అనే వ్యక్తి ఈ చోరీకి పాల్పడినట్లు ఆయన తెలిపారు. ముద్దాయి కోసం గాలింపు చర్యలు చేపట్టగా మాధవరం రాయచూరు రోడ్డు లోని ఐరన్ బ్రిడ్జి పై ఉన్నాడని సమాచారం రావడంతో దాడి చేసి పట్టుకున్నామని , అతని వద్ద నుండి 47 తులాల బంగారు ఆభరణాలు , ఒక కేజీ వెండి , రూ. 2.50లక్షల రూపాయల స్వాధీనం చేసుకొని , అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామన్నారు . 15 రోజుల్లో ఈ చోరీ కేసును ఛేదించిన సిఐ రామానుజులు ,ఎస్సై విజయ్ కుమార్ , మాధవరం పోలీస్ సిబ్బందిని ఎమ్మిగనూరు డి.ఎస్.పి ఉపేంద్ర బాబు అభినందనలు తెలిపారు. అనంతరం సీఐ రామానుజులు , ఎస్ఐ విజయకుమార్ , హెడ్ కానిస్టేబుల్ వీరేష్ , గురుమూర్తి , వెంకటేశ్వర్లు , కానిస్టేబుల్ వీరాంజనేయులు , వీరేష్ , రఘు , సోమశేఖర్ , రామకృష్ణ , హోంగార్డు వీరేష్ లకు రివార్డు తో అభినందించారు.

# శ్రీ ధన్వంతరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న.. ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి









మంత్రాలయం, ఫిబ్రవరి 5(శ్రీచక్ర) : తెలంగాణ రాష్ట్రం, గద్వాల జిల్లా, అలంపూరు నియోజకవర్గం, ఐజ మండలం, ఉత్తనూరు గ్రామంలో వెలసిన శ్రీ ధన్వంతరి వెంకటేశ్వర స్వామిని బుధవారం మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి దర్శించుకున్నారు. ఉత్తనూరు జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో నిర్వహించిన రైతు సంబరాలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు జి.భీమారెడ్డి హాజరయ్యారు. ఉత్తనూరు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు తిరుమల్ రెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.ముందుగా శ్రీ ధన్వంతరి వెంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.అంతకు ముందు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేశారు.ఉత్సవాలకు హాజరైన గౌరు వెంకటరెడ్డి తో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మాటమంతీ నిర్వహించారు.అనంతరం గ్రౌండ్ లో నిర్వహించిన వివిధ రకాల పోటీలను వారు తిలకించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి చేతుల మీదుగా ఎద్దుల పోటీలను ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి రూ. 50 వేల నగదును విరాళంగా అందజేశారు.

# భారీగా తగ్గిన మిర్చి ధరలు, ఆందోళనలో అన్నదాతలు

పట్టించుకోని ప్రభుత్వాలు,
ఆత్మహత్యలే శరణ్యం అంటున్నా అన్నదాతలు,



ఎమ్మిగనూరు,జనవరి,5(శ్రీ చక్ర):- కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు, మంత్రాలయం,నందవరం, గోనెగండ్ల,పెద్దకడబూర్,కోసిగి, కౌతాళం మండలాల్లో అత్యధికంగా మిర్చి పంటలను సాగు చేశారు. ఈసారి మిర్చి ధరలు భారీగా పతనం కావడంతో అన్నదాతలు ఆశలన్నీ నిరాశగానే మిగిలాయి. ఒక ఎకరాకు మిర్చి పంటకు లక్ష రూపాయలు దాక పెట్టుబడి పెట్టిన కూడా పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రావడం లేదంటూ అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం మిర్చి ధరలు భారీగా తగ్గడంతో పెట్టిన పెట్టుబడులకు,కూలీలకు కూడా సరిపడ డబ్బులు రావడం లేదంటూ అన్నదాతలు ఆరోపిస్తున్నారు పండించిన మిర్చి పంటను ఎక్కడున్నా రైతులు అమ్మడానికి వెళితే అక్కడ దళారీలు,కమిషన్ ఏజెంట్లు కుమ్మక్కై అన్నదాతలు పండించిన మిర్చి పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా ఒక క్వింటాలు కేవలం ఎనిమిది వేల రూపాయల నుండి 12 వేల రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పండించిన మిర్చి పంటకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించకుండా అన్నదాతలను కాపాడటంలో ప్రభుత్వాలు నిమ్మకక్కి నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించడం మిర్చి పంటను వ్యవసాయ మార్కెట్ యార్డులో అమ్మబోతే హరివి కొనబోతే కొరివి అన్న చందంగా గుంటూరు మార్కెట్ యార్డులో కమిషన్ ఏజెంట్లు, మార్కెట్ యార్డ్ దళారీలు వ్యవహరిస్తూ, అక్కడ వారు ఆడిందే ఆట,పాడిందే పాట అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నదాతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించకుండా చాలా మొండి వైఖరిని అవలంబిస్తూ అన్నదాతలు ఆత్మహత్యలకు,బల్వాన్ మరణాలకు పాల్పడే విధంగా వ్యవహరిస్తుందని అన్నదాతలు, రైతు కూలీ సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. కోత కోసిన మిర్చి పంటను మార్కెట్లో అమ్మితే చాలా దారుణంగా కొనుగోలు చేయడంతో చేసేదేమీ లేక అన్నదాతలు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాకపోవడంతో అన్నదాతలకు ఆత్మహత్యలే సారన్యమనే భావించి బల్వాన్ మరణాలకు పాల్పడుతున్నారని అన్నదాతలు,రైతు కూలీ సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి పంటకు ప్రభుత్వం వెంటనే మద్దతు ధరను కల్పించి ఒక క్వింటానికి మిర్చి ధర 20వేల రూపాయలు ప్రభుత్వం మద్దతు ధరకు కొనే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నదాతలు,రైతు కూలీ సంఘం నాయకులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. లేకపోతే రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని అన్నదాతలు, రైతు కూలీ సంఘం నాయకులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. అన్నదాతలు పండించిన ప్రతి ఒక్క పంటకు ప్రభుత్వాలు మద్దతు ధరను కల్పించి ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా భారీగా నష్టపోయిన మిర్చి పంటల రైతులను రాష్ట్ర ప్రభుత్వనీ ఆదుకునీ తక్షణ సహాయం క్రింద వెంటనే నష్టపరిహారాన్ని చెల్లించాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని అన్నదాతలు మహిళలు, ప్రజా సంఘాల నాయకులు, రైతుకూలీ సంఘం నాయకులు కోరుతున్నారు.



# మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు





మంత్రాలయం, ఫిబ్రవరి 5(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో బుధవారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆధ్వర్యంలో శ్రీ మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్నికి విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ మూల రామ దేవతలకు విశేష పంచామృతాభిషేకం, ఫల పుష్పాభి షేకం తదితర ప్రత్యేక పూజలు చేసి దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. భక్తులు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ ను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మూల రామ పూజల్లో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవమ్మ, మారెమ్మవ్వ దేవర ఉత్సవాలు

-ఉత్సవాల్లో పాల్గొన్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి





మంత్రాలయం , ఫిబ్రవరి 5(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని సూగురు గ్రామంలో వెలసిన మారెమ్మ, దేవమ్మ అవ్వల దేవర ఉత్సవాలను గ్రామ ప్రజలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. దేవర ఉత్సవాన్ని పురస్కరించుకుని మారెమ్మ , దేవమ్మ దేవాలయం లోని దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు కుంభాలతో మారెమ్మ దేవమ్మ దేవాలయానికి చేరుకొని , నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దేవర ఉత్సవాలు సందర్భంగా దేవాలయాలకు విద్యుతుదీపాలతో అలకరించారు. మారెమ్మ ,దేవమ్మవ్వలను దర్శించుకున్న జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి :- మంత్రాలయం మండలం సూగూరు గ్రామంలో మారెమ్మవ్వ, దేవమ్మవ్వ దేవర ఉత్సవాలకు వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి ,వైస్సార్సీపీ మండలాధక్ష్యులు జి. భీమారెడ్డి, ఇన్చార్జి. విశ్వనాథ్ రెడ్డి లు అమ్మ వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి, మంగళహారతి ఇచ్చి మొక్కలు తీర్చుకున్నారు. అంతకు ముందు వీరికి గ్రామ సర్పంచ్ లక్ష్మయ్య , రెడ్డి దాస్ , నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి పూలమాలలు వేసి, శాలువ కప్పి సన్మానించారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ రామాంజులు నేతృత్వంలో మంత్రాలయం ఎస్సై శివాంజల్ బందోబస్తు ఏర్పాటు చేశారు

# డ్యాన్స్ చేస్తూ ఇంటర్ విద్యార్థిని గుండెపోటుతో మృతి

మహబూబాబాద్, సీరోలు మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యాక్రమంలో విషాదం నెలకొంది. స్కూల్లో మంగళవారం రాత్రి పదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. ఈ క్రమంలో మరిపెడ మండలం తానం చర్ల శివారు సపావట్ తండాకు చెందిన సపావట్ రోజా (16)ఇంటర్ .. వేదికపై డ్యాన్స్ చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు రోజాను ఆసుపత్రికి తరలించారు. ఆమె అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు ఒక్క సరిగా శోక సంద్రం లో మునిగిపోయారు

## ఎస్పీని కలిసిన నగరపాలక కమిషనర్



కర్నూలు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర): జిల్లా నూతన ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీకి కమిషనర్ పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## రహదారులను పరిశుభ్రంగా ఉంచాలి

### నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు



కర్నూలు, ఫిబ్రవరి 5(శ్రీచక్ర): నగరంలో రహదారులతో పాటు ఇరువైపులా పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 19వ వార్డు జోహరపురం రహదారి, చంద్రశేఖర్ నగర్, సరస్వతి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, పలు రహదారి, మురుగు కాలువల సమస్యల ప్రదేశాలను పరిశీలించారు. అంతకన్నా ముందు కొండయ్యగేట్, గాంధీనగర్, ధర్మపేట కాలనీల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. అలాగే కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రహదారులపై పరిశుభ్రత పనులను చేపట్టాక, వెంటనే వ్యర్థాలను అక్కడి నుండి తరలించాలని సూచించారు. మురుగు కాలువల్లో పూడికతీత పనులు మరింత పకడ్బందీగా నిర్వహించాలని, ఏ కాలనీలో జాప్యం చేయకుండా చూడాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్ల వద్ద శుభ్రత పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారుడు హుస్సేన్, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తా, "దివ్యాంగుల కృతజ్ఞత ర్యాలీ" కి సహకరిస్తా, - ఎమ్మెల్యే బివి.జయ నాగేశ్వరరెడ్డి హామీ



ఎమ్మిగనూరు,ఫిబ్రవరి,5(శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో మల్లేల గ్రూప్స్ అధినేత, సామాజిక వేత్త, రాష్ట్ర వికలాంగుల సంక్షేమ సంఘాల గౌరవాధ్యక్షులు, డాక్టర్ మల్లేలల్ఫ్రెడ్ రాజు అధ్యక్షతన రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) అధ్యక్షులు బిసి.నా గరాజు, జేఏసీ కార్యవర్గ సభ్యులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా దివ్యాంగులు కూడా అందరూ కలిసి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు సంబంధించిన మూడు వేల పెన్షన్ ను ఆరు వేలకు పెంచినందుకు అలాగే మిగతా హామీలను అమలు చేస్తామని చెప్పినందు కు కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గం నుంచి ఆలూరు టూ అమరా వతి వరకు ఎన్డీఏ కూటమికి ధన్యవాదాలు తెలుపుకునేందుకు "దివ్యాంగుల కృతజ్ఞత ర్యాలీ" చేపట్టబోతున్నట్లు తెలిపారు. కావున ఎన్డీఏ కూటమి భాగస్వాములైన టిడిపి జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని,జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని,బిజెపిరాష్ట్రఅధ్యక్షురాలుపురంధేశ్వరిని, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని,మా సమక్షంలో కలిసి మా దివ్యాంగుల సమాజం కృతజ్ఞతలు తెలియజేసుకునేందుకు తగిన సహాయ,సహకారాలు అందించాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి తప్ప కుండా దివ్యాంగుల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తానని అలాగే ఈ జిల్లా నుంచి సాగే "దివ్యాంగుల కృతజ్ఞత ర్యాలీ" కి సహకరిస్తూ ఎన్డీఏ కూటమి నేతలను కలిపిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిఈఎఫ్ కార్యవర్గ నాయకులు యు.వీరేష్, ఎస్. వెంకటేష్, గౌడ్, వి నర్సింహులు, రామదాస్, అటో భాషా మరియు వివిధ మండలాల నుంచి వచ్చిన వికలాంగులందరూ పాల్గొన్నారు.



# రహదారిలో ప్రమాదం జరిగిన బాధితులకు సహాయం చేయడం మనందరి బాధ్యత

## డిటిసి ఎస్ శాంత కుమారి






కర్నూలు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర): కర్నూల్ నగరంలోని 36వ జాతీయ రోడ్డు మాసోత్సవాలు 20వ రోజు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమం డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి ఆదేశాల మేరకు, ఆర్టీవో ఎల్ భరత్ చావన్ పర్యవేక్షణలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కే రవీంద్రబాబు, ఎం వి సుధాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో బుధవారం కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల లోనీ, పాత లెక్చలర్ గ్యాలరీలో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా (గుడ్ సమారిటన్) అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎంహెచ్వో డాక్టర్ శాంతి కళ, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ లు హాజరయ్యారు, ఈ సందర్భంగా ( గుడ్ సమారిటన్ ) అంటే ఆపదలో ఉన్న వ్యక్తికి సహాయం చేసే వ్యక్తి అని అర్థం, ఈ అంశంపై డిటిసి ఎస్ శాంతకుమారి, ఆర్టీవో ఎల్ భారత్ చవాన్ లు మాట్లాడుతూ, డాక్టర్లకు హాస్పిటల్లో ఉన్న రోగుల బంధువులకు వివరించలని, కర్నూల్ లోని పలు ప్రైవేట్ హాస్పిటల్ ల డాక్టర్లకు తెలియజేశారు. అవి ఏమనగా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు సంఘటన స్థలంలో ఉన్న ఎవరైనా సరే సహాయకుడు బాధ్యతగా అంబులెన్స్ ను పిలిపించి హాస్పిటల్ కు తరలించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రహదారి ప్రమాదాల్లో గంటకు ఒకరు, ఇద్దరు చొప్పున బలి అవుతున్నారు. రహదారి పైన ప్రమాదం జరిగినపుడు, ప్రమాద బాధితులను రక్షించడంలో మొదటి 60 నిమిషాలు ప్రమాద తీవ్రతను తగ్గించడానికి, మరియు మరణాలు తగ్గించడానికి చాలా కీలకమైనవి. రహదారి ప్రమాదం జరిగిన వెంటనే ఆ ప్రాంతంలో సంచరిస్తున్న వారెవరైనా బాధితులకు సహాయం చేసి హాస్పిటల్ కు తీసుకువెళ్ళటానికి సంకోచిస్తారు. సహాయం చేసిన వారిని కూడా మెడికో లీగల్ కేసులో భాగంగా పోలీసులు, హాస్పిటల్ సిబ్బంది ఇబ్బంది పెడతారనే భయంతో చాలా మంది సహాయం చేయడానికి కూడా సంకోచిస్తారు. రహదారి ప్రమాదాల్లో సహాయం చేసే వారికి రక్షణ కల్పించడానికి భారత ప్రభుత్వం నూతన చట్టం తెచ్చిందని వారు అన్నారు, ప్రాణాంతక రహదారి ప్రమాదాలలో, క్షతగాత్రులను గోల్డెన్ అవర్ సమయంలో ఆసుపత్రి లేదా ట్రామా కేర్ సెంటర్ కు తరలించి, తగిన చికిత్సను అందించడం ద్వారా, ప్రాణాలను కాపాడిన, ప్రాణదాతలకు, ప్రభుత్వం ద్వారా 5 వేల నగదు మరియు సర్టిఫికేట్ అందించబడుతుందనీ తెలిపారు. ఈ స్కీము అక్టోబరు 15, 2021 నుండి మార్చి 21, 2026 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఎంపిక విధానం, క్షతగాత్రులను రక్షించిన ప్రాణదాత, సంఘటన వివరాలను సమీప పోలీస్ స్టేషన్లో లో తెలియపర్చాలి. సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారి ( సి.ఐ. లేదా ఎస్.ఐ ) ప్రాణదాత యొక్క పేరు, మొబైల్ నెంబరు, అడ్రసు ప్రమాదం జరిగిన ప్రదేశం, సమయం మరియు తేది, క్షతగాత్రుల ప్రాణాలను కాపాడిన విధానం మొదలగు వివరాలతో ప్రాణదాతకు రశీదు ఇవ్వడం జరుగుతుంది. అంతేకాకుండా, అట్టి రశీదు కాపీని జిల్లా కలెక్టర్, కర్నూలు చైర్మన్ గా గల పరిశీలన కమిటీకి పంపబడుతుంది. ఈ కమిటీలో కర్నూలు జిల్లా పోలీస్ కమిషనర్ / జిల్లా ఎస్పీ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, జిల్లా ఉప రవాణా కమిషనర్ (సభ్య కార్యదర్శి) సభ్యులుగా ఉంటారు. ఒకవేళ ప్రాణదాత క్షతగాత్రులను నేరుగా ఆసుపత్రిలో చేర్పించి, సమయాభావం వలన సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వకపోతే, సంబంధిత ఆసుపత్రి యాజమాన్యం పోలీస్ స్టేషను సమాచారం ఇవ్వాలి. సమాచారం అందుకున్న పోలీసు అధికారి, ప్రాణదాతకు రశీదు పంపడంతో పాటు పరిశీలన కమిటీకి రశీదు కాపీని పంపాలి. జిల్లా స్థాయి కమిటీ, ధరఖాస్తులను పరిశీలించి, ఆమోదించిన ధరఖాస్తులను రూ. 5,000/- ల నగదు అవార్డు మరియు సర్టిఫికేట్ కొరకు రవాణా కమిషనర్, ఆంధ్రప్రదేశ్ కు పంపబడుతాయి, రవాణా కమిషనర్, ఆంధ్రప్రదేశ్ ద్వారా ప్రాణదాత అకౌంట్లో లో నేరుగా డబ్బులు ఆన్లైన్ ద్వారా జమ చేయబడతాయి, ఒకవేళ ప్రాణదాత ఒకే సమయంలో ఒకరికన్నా ఎక్కువమంది ప్రాణాలు కాపాడితే రూ? 5,000/- లు నగదు మాత్రమే ఇవ్వబడును. ఒకవేళ ఒకరికన్నా ఎక్కువమంది ప్రాణదాతలు, ఒక వ్యక్తి యొక్క ప్రాణం కాపాడితే నగదు ప్రోత్సాహకం సమంగా పంచబడుతుంది. ఒకవేళ ఒకరికన్నా ఎక్కువమంది ప్రాణదాతలు ఒకరికన్నా ఎక్కువమంది క్షతగాత్రులను ఒకే ప్రమాదంలో కాపాడితే ప్రతి ఒక్క ప్రాణదాతకు గరిష్టంగా రూ.రూ.5,000/- లు బహుమతి / ప్రోత్సాహకం అందించబడుతుంది. నగదు బహుమతితో పాటు ప్రతి ప్రాణదాతకు ప్రభుత్వ అభినందన పత్రం అందజేయబడుతుందనీ డిటిసి ఎస్ శాంత కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ, పి శాంతి కళ, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు, సిఎస్ఆర్ఎంఓ, డాక్టర్ బి వి రావు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్ రెడ్డి, రోడ్డు భద్రత వైద్యశాఖ అధికారి, డాక్టర్ జెషాన్ అహ్మద్, కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దిన్ ఎంవిఐ లు కే రవీంద్ర కుమార్, ఎం వి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ ఎంవిఐ లు వి బాబు కిషోర్, ఎన్ గణేష్ బాబు, ఆర్టిఏ కానిస్టేబులు, విజయ భాస్కర్, చలపతి, హోంగార్డులు, కర్నూల్ ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది, ప్రవేట్ హాస్పిటల్స్ మేనేజ్మెంట్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో రోజూ లక్ష మందికి ఉపాధి పనులు కల్పించాలి

**ప్రతి గ్రామ పంచాయతీ లో పనులు కల్పించాలి..**
**కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలి**
**సగటు వేతనం రూ.290 కి పైగా ఉండాలి**
**మినీ గోకులంల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర): ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి రోజు లక్ష మందికి ఉపాధి పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఏపిడి, ఎంపిడిఓ, ఏపీఓలను ఆదేశించారు.. బుధవారం ఉదయం ఉపాధి హామీ పనుల పురోగతి అంశం పై అని ఏపిడీలు, ఎంపిడిఓలు , ఏపిఓ లతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పనుల కల్పనలో వెనుకబడిన ఏపిడీలు, ఎంపిడిఓలు , ఏపిఓ లతో మాట్లాడారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన వారందరికీ పనులు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం 63 శాతం పనులు కల్పించామని, ఇది చాలదని, నిర్దేశించిన లక్ష్యాల కంటే ఎక్కువగా పనులు కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.. ప్రతిరోజు లక్ష మందికి ఉపాధి పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీ లో తప్పనిసరిగా పనులు కల్పించాలన్నారు. కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలని, సగటు వేతనం రూ.290 కి పైగా వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ సభలు నిర్వహించి, కూలీలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు ఫోటోలు కూడా గ్రూప్ లో పోస్ట్ చేయాలన్నారు.. కొంతమంది మాత్రమే ఫోటోలు పోస్ట్ చేస్తున్నారని, ఫోటోలు పోస్ట్ చేయని వారి వివరాలను అందచేయాలని కలెక్టర్ డ్వామా పిడి ని ఆదేశించారు. జిల్లా యావరేజ్ 63 శాతం ఉంటే పెద్దకడబూరు, దేవనకొండ, మంత్రాలయం, కల్లూరు, కోడుమూరు, పత్తికొండ, నందవరం, కౌతాళం, కృష్ణగిరి మండలాలు జిల్లా యావరేజ్ కంటే తక్కువ ఉన్నాయన్నారు.. ఆ మండలాల ఎంపిడిఓ లు, ఏపిడి లతో మాట్లాడుతూ ఉపాధి పనులు కల్పించడంలో పురోగతి కనపర్చాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ, ఏపీఓ లను ఆదేశించారు.. దేవనకొండ మండలంలో వలసలు ఎక్కువగా జరుగుతున్నప్పటికీ కూడా ఏ మాత్రం గ్రామసభలు నిర్వహించినట్లు కన్పించడం లేదని కలెక్టర్ ఎంపిడిఓ పని తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి గ్రామపంచాయతీ లోనూ కచ్చితంగా ఉపాధి పనులు కల్పించాలని, ఏదైనా పంచాయతీలో పనులు కల్పించినట్లయితే, సంబంధిత ఏపిడి, ఎంపిడిఓ, ఏపీఓ లపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గ్రామ పంచాయతీల్లో పనులు కల్పించని వారి వివరాలను సమర్పించాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు. పనులు కల్పించకపోవడం వల్ల వలసలు వెళుతున్నారని వార్తలు రాకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. పనిదినాలు కల్పించడంలో ఇప్పటివరకు సి. బెళగల్, గూడూరు మండలాలు ముందున్నాయని కలెక్టర్ తెలిపారు.. వెల్దుర్తి, ఓర్వకల్లు, ఆదోని, కృష్ణగిరి, నందవరం, కోసిగి, ఎమ్మిగనూరు, పెద్దకడబూరు మండలాలు ఇంకా ఎక్కువ పని దినాలు కల్పించాల్సి ఉందని, ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుని పనిదినాలను పెంచాలని కలెక్టర్ ఆయా మండలాలు ఎంపిడిఓలు, ఏపీఓ లను ఆదేశించారు.. ప్రతి కుటుంబానికి 100 రోజుల పని దినాలను కల్పించాలని, 90 మ్యాన్ డేస్, 85 మ్యాన్ డేస్ అయిన కుటుంబాల పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. మినీ గోకులంల నిర్మాణాలకు సంబంధించి ఆదోని, కర్నూలు లో వెనకబడి ఉన్నారని, ఫిబ్రవరి చివరి నాటికి మినీ గోకులంల నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్ లో డ్వామా పిడి వెంకటరమణయ్య, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను పొందాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, ఫిబ్రవరి, 05 (శ్రీచక్ర): యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను పొందాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సూచించారు. బుధవారం బి.తాండ్రపాడులో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ భవనాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు విద్యతో పాటు వివిధ అంశాల్లో నైపుణ్యాలు ఎంతో అవసరం అన్నారు.. పట్టణ ప్రాంతాల్లోని యువతీ, యువకులతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతీ, యువకులకు అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు....గ్రామీణ యువతలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి కెనరా బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా వివిధ అంశాల్లో నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు..చాలా మంచి సౌకర్యాలతో నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సంస్థ నిర్వహిస్తున్న కోర్సుల్లో చేరి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉపాధి పొందాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి, డిగ్రీ పూర్తిచేసిన 18-45సం.ల యువతీ, యువకులకు పలు కోర్సుల్లో శిక్షణ కార్యక్రమాలు నడుస్తున్నాయన్నారు..పురుషులకు టూ వీలర్ మోటారు సైకిల్ సర్వీసింగ్/రిపేరు, సెల్ ఫోన్ సర్వీసింగ్, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఎలక్ట్రికల్ హె?మ్ వైరింగ్ తదితర కోర్సుల్లో, మహిళలకు టైలరింగ్, డ్రెస్ డిజైనింగ్, బ్యూటీషియన్ తదితర కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు.. శిక్షణతో పాటు ఉచిత భోజన,వసతి సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు. ఈ కోర్సుల్లో చేరి, ప్రస్తుతం ఉన్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ఎప్పటికప్పుడు తమ పరిజ్ఞానాన్ని అప్డేట్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.. నైపుణ్యానికి తోడుగా ఆర్థికంగా చేయూత ఇవ్వడానికి డిఆర్డిఏ, మెప్మా, బ్యాంకింగ్ రంగాల్లో చాలా పథకాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకుని, యువత తమ జీవితాల్లో పురోభివృద్ధి సాధించి, తమ కుటుంబాలకు తోడుగా నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.. అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి మాట్లాడుతూ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా చాలా సంవత్సరాల నుండి యువతీ, యువకులకు నైపుణ్య పరంగా శిక్షణను ఇచ్చి, వారికి ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతోందని, ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనరల్ మేనేజర్ ఐ.పాండురంగ మితన్ తాయ మాట్లాడుతూ గ్రామీణ యువతీ, యువకుల్లో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడం కోసం ఈ శిక్షణ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 1982వ సంవత్సరం నుండి ఈ సంస్థ ద్వారా యువతీ, యువకులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతోందని, నూతనంగా నిర్మించిన ఈ భవనం ద్వారా మరిన్ని నైపుణ్య అభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. అంతకుముందు భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శిక్షణ సంస్థలోని వర్క్ షాప్స్, జెంట్స్ డార్మెటరీ, లేడీస్ డార్మెటరీ, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్స్ ను ప్రారంభించి, పరిశీలించారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు యూనిఫామ్, సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుశాంత్ కుమార్, శిక్షణ సంస్థ డైరెక్టర్ పుష్ప కుమార్, ఎల్డిఎం రామచంద్ర రావు, డిఆర్డిఏ ఇంఛార్జి పిడి నాగశివలీల, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులు నూతన బస్సులను ఉపయోగించుకోండి

### 10 నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే పాశంసునీల్ కుమార్





కోట ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) : ప్రయాణికులకు ప్రయాణాల సౌకర్యార్థం కొరకు ప్రతి ఒక్కరూ నూతనంగా ఏర్పాటు చేసిన బస్సులను ఉపయోగించుకోవాలని గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా బుధవారం కోట మండలంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద వాకాడు డిపో చరిత్రలో మొదటి సారి 6 కోట్ల రూపాయలతో 10 నూతన బస్సులను గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చేతుల మీదగా ప్రారంభించారు.అనంతరం డాక్టర్ పాశిం. సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అభివృద్ధి వైపు నడుస్తుందన్నారు.గతంలో ఎప్పుడైనా, ఎక్కడైనా నూతన బస్సులు ప్రారంభించిన దాఖలాలు లేవన్నారు.అదేవిధంగా 2 నెలల క్రితం ప్రజల సౌకర్యార్థం వాకాడు డిపో నందు 2 నూతన బస్సులను ప్రారంభించామని తెలిపారు.అందులోభాగంగా 10 కొత్త బస్సులను తిరుపతి,చెన్నై, ప్రొద్దుటూరు, కడప ప్రాంతాలకు వాకాడు డిపో నుండి నూతన బస్సు లను కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.ఒక్కోబస్సు విలువ సుమారు 60 లక్షల రూపాయలు ఉంటుంది.ఈ మేరకు 6 కోట్ల రూపాయలతో బస్సులను ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఒక్క వాకాడు డిపో నుండే ఇప్పటి వరకు 12 కొత్త బస్సులను కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని గుర్తు చేశారు.ఈ నియోజకవర్గానికి బస్సులును మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ బాబు,రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ రామ్ ప్రసాద్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.అంతేకాకుండా తిరుపతి జిల్లా ఏ పి ఎస్ ఆర్టీసీ ఆర్ ఎమ్ నరసింహులు,వాకాడు డిపో డిపో మేనేజర్ చిన్న పెంచలయ్య లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎన్ డి సి సి వైస్ చైర్మన్ నల్లపరెడ్డి.జగన్మోహన్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్, నెల్లూరు.మోహన్ రెడ్డి, తీగల.సురేష్,కోకర్ల.మధు యాదవ్, కుంచం. దయాకర్,దారా.సురేష్,కొని శెట్టి రమేష్,కిషోర్ నాయుడు,పల్లెమల్లు. వెంకట కృష్ణారెడ్డి పాదర్తి కోటారెడ్డి, పలగాటి భాస్కర్ రెడ్డి కోట మండలం పార్టీ ఉపాధ్యక్షుడు మర్రి అనీల్,వాకా. విజయభాస్కర్ రెడ్డి,కర్లపూడి రాంబాబు, తిరుమూరు.మురళి ,చాపల.శ్రీనివాసులు, తిరుపతి జిల్లా ఆర్ఎమ్.నరసింహులు, డిపో మేనేజర్ చిన్న పెంచలయ్య,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కృష్ణమ్మ ,కంట్రోలర్ జార్జ్,ఆర్టీసీ సిబ్బంది,కోట,వాకాడు,చిట్టమూరు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఏ ఒక్క విద్యార్థి నష్టపోకుండా, పాఠశాలలు అందుబాటులో ఉండేలా ప్రతిపాదనలు ఉండాలి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




కర్నూలు, ఫిబ్రవరి 05 (శ్రీచక్ర): ఏ ఒక్క విద్యార్థి నష్టపోకుండా, పాఠశాలలు అందుబాటులో ఉండేలా ప్రతిపాదనలు ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం పాఠశాలల బలోపేతం – రీస్ట్రక్చరింగ్ అంశం పై కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నియోజకవర్గ స్పెషల్ అధికారులతో, డిప్యూటీ విద్యాశాఖాధికారులతో, మండల విద్యాశాఖాధికారులతో కలెక్టర్ కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండల విద్యా శాఖాధికారులతో మాట్లాడుతూ పిల్లలకు ఇబ్బందులు కలగకుండా రీస్ట్రక్చరింగ్ జరగాలని ఆదేశించారు..పాఠశాల విద్యా వ్యవస్థ బలోపేతం అయ్యేలా ప్రతిపాదనలను రూపొందించాలని సూచించారు. .కర్నూలు, ఆదోని, పత్తికొండ నియోజకవర్గాలకు సంబంధించిన క్లస్టర్ల వారీగా పాఠశాలలు, విద్యార్థుల వివరాలను మండల విద్యా శాఖాధికారులను అడిగి తెలుసుకున్నారు.. అవసరం ఉన్న చోట పాఠశాలలకు అప్రోచ్ రోడ్లు ఏర్పాటుకు ఎస్టిమేట్లు తయారు చేసి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు... సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా విద్యా శాఖాధికారి శామ్యూల్ పాల్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిఆర్డిఎ పిడి నాగశివలీల, డి పి ఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు..

# సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా బి.బలరాం, రాష్ట్ర కమిటీ సభ్యులుగా జే.ఎన్.వి గోపాలన్ ఎన్నిక

### ఈనెల 1,2,3తేదీలలో నెల్లూరులో జరిగిన సీపీఎం రాష్ట్ర మహాసభలు. సీపీఎం రాష్ట్ర కమిటీలో జిల్లా నేతలు.




భీమవరం ఫిబ్రవరి 5 శ్రీచక్ర ఈ నెల 1,2,3వ తేదీలలో నెల్లూరులో జరిగిన సీపీఎం రాష్ట్ర 27వ మహాసభల్లో పశ్చిమ గోదావరి జిల్లా నాయకత్వానికి రాష్ట్ర కమిటీలో చోటు కల్పించారు. ఉమ్మడి జిల్లాలో, విభజన తర్వాత సుదీర్ఘ కాలం సీపీఎం జిల్లా కార్యదర్శిగా చేసి గత నెలలో భీమవరంలో జరిగిన జిల్లా మహాసభల్లో రిలీవ్ అయిన బి.బలరాం ను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా, ప్రస్తుత జిల్లా కార్యదర్శిగా ఉన్న జే.ఎన్.వి.గోపాలన్ ను సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జే.ఎన్.వి గోపాలన్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయనొక ప్రకటన విడుదల చేస్తూ ఆ పార్టీ రాష్ట్ర 27వ మహాసభలు ఈనెల 1,2,3వ తేదీలలో నెల్లూరులో ఉత్సాహపూరితంగా జరిగాయన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి 500మంది ప్రతినిధులు హాజరయ్యారన్నారు. జిల్లా నుంచి 18మంది ప్రతినిధులుగా హాజరయ్యారని తెలిపారు. ప్రజా సమస్యలపై క్షేత్ర స్థాయి నుంచి పోరాడేలా మహాసభ పిలుపునిచ్చిందన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం ప్రస్థానం: పాలకోడేరు మండలం మోగల్లు గ్రామానికి చెందిన బి.బలరాం డిగ్రీ పూర్తి చేశారు. ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు, జిల్లా కార్యదర్శిగా, డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శిగా, రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర అధ్యక్షులుగా చేశారు. ఎన్నో రైతాంగ పోరాటాలు, కార్మిక ఉద్యమాలు చేపట్టారు. నిరక్షరాస్యులుగా ఉన్న పేదవారికి వయోజన విద్య అందించడంలో విశేషమైన కృషి చేశారు. కులవివక్ష, అంటరానితనం వంటి అమానవీయ ఘటనలపై పోరాడారు. ఉమ్మడి జిల్లాలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా స్వాతంత్ర్య సమరయోధులు ఉద్దరాజు గ్రామం, అల్లూరు సత్యనారాయణ, మంతెన సితారాం మాత్రమే చేయగా ఇప్పుడు బి.బలరాం ఎన్నికయ్యారు.రాష్ట్ర కమిటీ సభ్యులు జే.ఎన్.వి గోపాలన్ ప్రస్థానం: ఈ మహాసభల్లో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక కాగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా జెఎన్వి గోపాలన్ సొంత గ్రామం వీరవాసరం మండలం కొణితివాడ. పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి విద్యార్థి సంఘం ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులుగా, డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శిగా, సీఐటీయూ జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. సీపీఎం భీమవరం డివిజన్ కార్యదర్శిగా చేసి 1998లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికై, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా సుదీర్ఘ కాలం పనిచేసిన గోపాలన్ జనవరిలో భీమవరంలో జరిగిన జిల్లా మహాసభల్లో జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఇప్పుడు రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. విద్యార్థి, యువజన సంఘాల తరపున ఎన్నో పోరాటాలు చేశారు. ప్రజా పోరాటాలను మరిన్ని నిర్మించే బాధ్యత పెరిగినట్లు ఆయన తెలిపారు. తుందుర్రు ఆక్వా ఫ్యాక్టరీ పోరాటానికి వ్యతిరేకంగా, గరగపర్రు దళితుల వెలి ఘటనపై ఎన్నో ఉద్యమాలు చేపట్టారు.

## ఈనెల 7న భీమవరం లో మదర్ నెస్ ఆసుపత్రి వైద్య సేవలు

### తల్లీబిడ్డల ఆరోగ్యమే మదర్ నెస్ లక్ష్యం గ్రామాల్లోకి ఆదునిక వైద్యం అందిస్తాం.. డైరెక్టర్ డా వంశీ శివరామరాజు




భీమవరం ఫిబ్రవరి 5 శ్రీ చక్ర భీమవరం జెపి రోడ్డులోని పాత బిజెపి కార్యాలయం ఎదురుగా ఈనెల 7వ తేదీన మదర్ నెస్ ఆసుపత్రిను ప్రారంభిస్తున్నామని, మదర్ నెస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్, శిశువు, చిన్న పిల్లల వ్యాదుల సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ వి వంశీ శివరామరాజు వెల్లడించారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆధునిక వైద్యం గ్రామీణులకు సైతం అందుబాటులోకి తీసుకొని రావాలని మదర్ నెస్ ఆసుపత్రి భీమవరంలో ప్రారంభిస్తున్నామని, వంధ్యత్వం (సంతాన లేమి) ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోందని, మా ఆసుపత్రిలో వంధ్యత్వానికి ప్రపంచస్థాయి చికిత్స అందించడమే మా లక్ష్యమని అన్నారు. సంస్థ ఫౌండర్ డైరెక్టర్ వైద్య విద్యలో గోల్డ్ మెడలిస్ట్ గైనకాలజిస్ట్, ఫెర్టిలిటీ వైద్య నిపుణులు డాక్టర్ కె మానస శ్రావ్య మాట్లాడుతూ పసి ప్రాణాలు రక్షణే మా ధ్యేయమని, శిశుమరణాలు అరికట్టాలనే లక్ష్యంతో ఈ సంకల్పం తీసుకున్నామని, సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్యం అందించేందుకు మా వైద్య బృందం ఆలోచన చేసిందన్నారు. తొలిసారిగా ఈ ఆధునిక వైద్యం భీమవరంలో అందుబాటులోకి తీసుకొని వస్తున్నామని, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో వైద్య సేవలు అందించాలంటే చాలా వ్యయప్రయాసలతో కూడినదేనని, అయినప్పటికీ ఇక్కడ ప్రజలు వైద్యం కోసం సుదూర నగరాలకు వెళ్లాలంటే చాలా సమయం పడుతుందని అన్నారు. సమయానికి వైద్య సేవలు అందితేనే ప్రాణం నిలబెట్టిన వారం అవుతామని, మదర్ నెస్ ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యం మా లక్ష్యమని, ఆ దిశగానే ఆసుపత్రి ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సామాన్య కుటుంబాలకు కూడా ఆధునిక చికిత్సలు అందించాలని భావించి పెద్దల ఆశీస్సులతో దేశ, విదేశాల్లో మహా నగరాల్లో వైద్యం అందించే వైద్యులను భీమవరం ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తున్నామన్నారు. మా ఆసుపత్రిలో ప్రసూతి గైనకాలజీ సేవలు, ఫెర్టిలిటీ సేవలు, నవజాత శిశువులు చిన్న పిల్లలు వైద్య సేవలు, ఎన్ఐసియు సేవలు, ఎయిర్ హేండ్లింగ్ తో కూడిన ఐసోలేషన్ యూనిట్ లు 24/7 ఆసుపత్రిలో ఎమర్జెన్సీ వైద్య సేవలు అంబులెన్సు సర్వీస్ ఉంటుందని అన్నారు. సమావేశంలో సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ పివి చైతన్య వర్మ, కో ఫౌండర్ అండ్ డైరెక్టర్ రేడియాలజీ డాక్టర్ వి దుర్గామౌనిక, గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీమాధురీ బట్టు, కో ఫౌండర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ పి వంశీ కృష్ణంరాజు, డాక్టర్ పంచల సందీప్, డాక్టర్ గోకుల్ నాథ్ తదితరులు మాట్లాడారు.

## డి.ఎస్.పి ఆధ్వర్యంలో తనిఖీలు



సంగం ఫిబ్రవరి 5 (శ్రీ చక్ర.)మండల కేంద్రమైన సంఘం ఎస్టీ కాలనీలో ఇంటింటిని అలికి చేసి అవగాహన కార్యక్రమాన్ని డిఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సంగం తిరమనతిప్ప ఎస్టీ కాలనీలో డిఎస్పీ వేణుగోపాల్ ఆద్వర్యం లో కార్టన్ సెర్చ్ నిర్వహించిన పోలీస్ లుకార్టన్ సెర్చ్ లో పాల్గొన్న సంగం ,ఆత్మకూరు సీఐ లు వేమారెడ్డి,గంగాధర్, సంగం,చేజర్ల,అనం తసాగరం, మర్రిపాడు ఎస్సై లు రాజేష్,తిరుమలరావు, సూర్య ప్రకాష్ రెడ్డి,శ్రీనివాసులు.కాలనీ లో ప్రతీ ఇళ్లు క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమానాస్పద వ్యక్తుల వివరాలు,నేరాలకు పాల్పడిన వారి వివరాలను అడిగి తెలుసుకున్న పోలీస్ లుకాలనీ వాసులకు రోడ్డు భద్రత,నేరాల నియంత్రణ,మహిళల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించిన డిఎస్పీ వేణుగోపాల్ .తనిఖీల్లో 40 బైకులు, 6 ఆటోలు సీజ్ చేశాం:డిఎస్పీ వేణుగోపాల్ యువత మాదకద్రవ్యాల కు లోనుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి:డిఎస్పీ వేణుగోపాల్ కార్టన్ సెర్చ్ నిరంతరం కొనసాగుతుంది:డిఎస్పీ వేణుగోపాల్ మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం:డిఎస్పీ వేణుగోపాల్. పాల్గొన్నారు.

# 19 ఏళ్ల లోపు పిల్లలు అందరకి నులిపురుగుల నివారణ మాత్రలను తప్పక అందించాలి : జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం ఫిబ్రవరి5 (శ్రీ చక్ర)బుధవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి "ఫిబ్రవరి 10న నిర్వహించే జాతీయ నులిపురుగుల దినోత్సవంపై" వివిధ శాఖల అధికారులతో కన్వర్జెన్సీ సమావేశాన్ని నిర్వహించి తగు ఆదేశాలను జారీచేశారు. జిల్లాలోని ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు వయసు కలిగిన పిల్లలలో నులిపురుగుల నివారణకు ఫిబ్రవరి 10న ఆల్బెండజోల్ మాత్రలను అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడి, కళాశాలల విద్యార్థులకు, బడి బయట ఉన్న పిల్లలకు కూడా ఇప్పించేందుకు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. బాలబాలికలలో రక్తహీనతకు ప్రధానంగా జీర్ణవ్యవస్థలో చేరిన నులి పురుగులు కారణమౌతున్నాయని, వీటిని అరికట్టేందుకు ఏటా జాతీయ నులిపురుగుల నివారణ దినాన్ని ఉద్యమ స్థాయిలో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని ఈ నెల 10న జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు వివిధ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది అన్నారు. జిల్లాలో 1 నుండి 19 వయస్సు కలిగిన పిల్లలు అంగన్వాడి సెంటర్లు 1,617, అన్ని యాజమాన్యాల క్రింద నడపబడుచున్న పాఠశాలలు 1,894, సాంకేతిక విద్యాసంస్థలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు 165, అంగన్వాడిలో చేరని, బడి బయట బాలలు 1,309 మొత్తం సుమారు 3,61, 272 మంది బాలబాలికలందరికీ ఈ నెల 10న నిర్దేశిత మోతాదు ప్రకారం ఆల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా ఇప్పించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ




వహించడంతోపాటు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, వార్డెన్లను ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందుకు అవసరమైన మాత్రల నిల్వలను మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓల ద్వారా తమ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రాలు, విద్యా సంస్థలకు సరఫరా చేయాలని వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు. ఈ మాత్రలను రెండేళ్ల లోపు పిల్లలకు అర టాబ్లెట్, 2 నుండి 19 ఏళ్ల లోపు పిల్లలకు పూర్తి టాబ్లెట్ ను, ఏదేని ఆహారం స్వీకరించిన తర్వాత శుభ్రమైన త్రాగునీటితో వేసేలా ఉపాధ్యాయులు, ఆశావర్కరులు, ఎఎన్ఎంలు, పారామెడికల్ సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. సురక్షితమైన ఈ మాత్రలు వేసినపుడు అరుదుగా ఎవరికైనా స్వల్ప అస్వస్థత అనిపిస్తే అవసరమైన చికిత్సను అన్ని పిహెచ్సిలలో అందుబాటులో ఉంచాలన్నారు. అల్ బెండజాల్ మాత్రల పంపిణీతో పాటు ఆహారం తీసుకునే ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుగుకోవడం, గోళ్లు కత్తిరించుకోవడం, చెప్పులు ధరించడం వంటి ఆరోగ్య అలవాట్ల గురించి పిల్లలందరికీ తప్పని సరిగా ప్రదర్శనా పూర్వకంగా వివరించాలన్నారు. ఫిబ్రవరి 10న ఏకారణం చేతైనా మాత్రలు వేసుకోని పిల్లలు మిగిలిపోతే అటువంటి వారందరికీ కూడా మాప్ అప్ కార్యక్రమాల ద్వారా ఫిబ్రవరి 17న పంపిణీ చేయాలని, ఏ ఒక్కరూ మాత్రలు మిస్ కాకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు ఈ నెల 10న తమ విద్యా సంస్థలో పిల్లలు ప్రతి ఒక్కరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశామనే ధృవీకరణను తమకు " సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్యవంతమైన భావి పౌరులను దేశానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఆరోగ్య సిబ్బంది సమిష్టిగా జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో రాష్ట్రీయ బాల సురక్ష కోఆర్డినేటర్ డాక్టర్ బి.భావన, డిసిహెచ్ఎస్ పి.సూర్యనారాయణ, డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.ఎస్.కీర్తి కిరణ్, నరసాపురం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ స్వరూప్, డిఇఓ ఇ.నారాయణ, ఐ సి డి ఎస్ పిడి బి.సుజాత రాణి, జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సూపరింటెండెంట్ ఏ.అనంతలక్ష్మి, పిహెచ్సిల వైద్యులు, వైద్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఉల్లాసంగా మోడరన్ వైబ్స్ ఫేర్ వెల్ పార్టీ .....!






రామచంద్రపురం, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర)మోడరన్ వైబ్స్ పేరుతో మోడరన్ జి.ఆర్.సి జూనియర్ కాలేజీ ఫేర్ వెల్ పార్టీ బుధవారం ఉత్సాహంగా ఉల్లాసంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ వైద్యులు, సత్య స్కానింగ్ సెంటర్ అధినేత డాక్టర్ కాదా వెంకటరమణ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సానుకూల దృక్పథాన్ని అలవర్చుకుంటే విజయాన్ని పొందవచ్చు అని పేర్కొన్నారు. విద్యార్థికి పట్టుదలతో పాటు కొన్ని సందర్భాల్లో సర్దుబాటు కూడా ఉండాలని సూచించారు. అనంతరం విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం కాలేజీ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మోడరన్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులను తరగతి గోడలకే పరిమితం చేయకుండా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల వారిలో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సి.హెచ్.రాజేష్ మాట్లాడుతూ తమ విద్యార్థులు అకాడమిక్, కాంపిటేటివ్ పరీక్షల్లో సత్తాను చాటుకుంటూనే సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా అద్భుతమైన ప్రదర్శన చేయడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయివాలీబాల్ పోటీల్లో విఎస్ఎంకు ద్వితీయ స్థానం....!



రామచంద్రపురం, ఫిబ్రవరి 5 (శ్రీచక్ర)వైజాగ్లో జరిగిన రాష్ట్ర స్థాయి వాలిబాల్ పోటీల్లో విఎస్ఎం పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారని ప్రిన్సిపల్ డా.కె. బాలాజీ తెలిపారు. ఇంటర్ పాలిటెక్నిక్ అంతరకళాశాలల రాష్ట్రస్థాయి పోటీల్లో విఎస్ఎం జట్టు వైజాగ్ జిల్లా జట్టుతో తలపడి ద్వితీయ స్థానం గెలుచుకుందన్నారు. పదమూడు జిల్లాల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనగా వైజాగ్, డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లానుండి విఎస్ఎం పాలిటెక్నిక్ జట్టు ఫైనల్లో తలపడ్డాయని ప్రిన్సిపల్ తెలిపారు. 12మంది సభ్యులు గల కళాశాల వాలిబాల్ టీం తమ ఉత్తమ ప్రతిభను కనబరిచి ఈ ఐపిఎస్టిఎమ్ 2024-25 పోటీల్లో ద్వితీయ స్థానం గెలిచినందుకు విఎస్ఎం విద్యాసంస్థల వైస్ ప్రెసిడెంటు ఎంఎస్ఎన్ మూర్తి, గెలిచిన జట్టును అలాగే శిక్షణ నిచ్చిన పిడి పి. సత్తిరాజును అభినందించారు. కళాశాలలో జరిగిన అభినందన సభలో జట్టును కళాశాల వైస్ ప్రెసిడెంటు ఎంఎస్ఎన్ మూర్తి, ప్రిన్సిపల్ డా. కె. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ వి.రవీంద్ర, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ఎవివి శ్రీనివాసు, ఇతర అధ్యాపకులు అభినందించారు.

## నెల్లూరుపల్లి కొత్తపాలెంలో ఉత్తరక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్



కోట ఫిబ్రవరి 5 (శ్రీచక్ర) : కోట మండలం నెల్లూరుపల్లి కొత్త పాలెం గ్రామంలో ఎంపీటీసీ యానాటి.నారాయణ మాతృమూర్తి పోలమ్మ ఉత్తర క్రియలలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు.అనంతరం ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఎంపిటిసి నారాయణ తో కలిసి కాసేపు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్. జలీల్ అహ్మద్,కొత్తపాలెం ఆయకట్టు అధ్యక్షులు నెల్లూరు మోహన్ రెడ్డి,కోకర్ల మధు యాదవ్,తీగల.సురేష్ బాబు,కోట పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు మర్రి.అనీల్, దారా సురేష్,కోట తాహాసిల్దార్ కే.జయ జయ రావు,ఎంపీడీవో వై.వేణు,

# జిల్లాలో వివిధ రంగాలకు విరివిగా రుణాలు మంజూరు చేసి పశ్చిమగోదావరి జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి

**సన్న,చిన్నకారు రైతులు, నిరుపేదలు,చిరు వ్యాపారులకు మొదటి ప్రాధాన్యను ఇవ్వాలి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ...**





భీమవరం ఫిబ్రవరి 5 శ్రీచక్ర బుధవారం జిల్లా కలెక్టరేటు పిజిఆర్ యస్ హాలులో బ్యాంకర్ల సమావేశాన్ని సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లా వార్షిక రుణ ప్రణాళికను రూ.24003 కోట్ల లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందుకు బ్యాంకర్లు రుణాలు మంజూరులో తమ వంతు సహకారాన్ని అందించి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ప్రాధాన్యత రంగాలకు రూ 20,473 కోట్లు రుణాలు లక్యంగా నిర్ణయించగా వాటిలో తక్కువ కాలవ్యవధి వ్యవసాయ రుణాలకు రూ.8,899 కోట్లుకి గాను 5083 కోట్లు ఇప్పటివరకు మంజూరు చేసారని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ 4,235కోట్లుకి గాను రూ.2,960 కోట్లు మంజూరు చేసారని, వ్యవసాయ సాంకేతిక పరికరాలు తదితరాలకు రూ.1,019 కోట్లు నూరు శాతం మంజూరు చేసారని మిగతా లక్ష్యాలను మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. ఎగుమతులతో కలిపి ఎం.ఎస్.ఎం.ఈ కి రూ.5,295 కోట్లు కి గాను రూ.4,183 కోట్లు మంజూరు చేసారని, ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ.1,025 కోట్లుగా, అలాగే ప్రాధానేతరరంగాలకు రూ.3,530 కోట్ల రుణాలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రుణాల మంజూరు లక్ష్య సాధనలో డిసెంబరు నెలా ఆఖరు నాటికి వివిధ వ్యవసాయ రుణాలు ఇప్పటివరకు ఖరీఫ్ మరియు రబి కి 23,000 మంది లబ్ధిదారులకు సిసిఆర్సి కార్డులు ద్వారా రూ.180 కోట్లు కౌలు రైతులకు రుణాలు మంజూరు చేశారని, ఇంకా ఎక్కువగా లక్ష్య సాధనకు బ్యాంకర్ల సహకరించాలని కోరారు. పిఎంఈజిపి పథకం కింద మిగిలిన పెండింగు లోన్స్ కూడా త్వరిత గతిన రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవలసిందిగా సూచించారు. పి.ఎం విశ్వకర్మ యోజన పథకంకు సాంప్రదాయ వృత్తుల వారికి రుణాలను మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగులో ఉన్న రుణాలు పూర్తి చేయాలని, పీఎం స్వనిధి పథకం కింద పెండింగు దరఖాస్తులు రుణాలను మంజూరు చేయడంలో మరింత చొరవ తీసుకోవాలని అన్నారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డు కింద కూడా విరివిగా రుణాలు ఇవ్వాలి అని గ్రామాలలో అవగాహనా సదస్సులు ద్వారా రైతులకు తెలియచేసి ఋణాలు మంజూరుకు చక్కని సహకారం అందించాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల రుణ మంజూరులో బ్యాంకర్లు చొరవ చూపాలని, పీఎం సూర్య ఘర్ పథకం కూడా వినియోగించుకుని బ్యాంకులు ద్వారా రుణాలు ఇచ్చేలా చొరవ తీసుకోవాలఅన్నారు. జిల్లాలో డ్రోన్ ద్వారా వ్యవసాయం సంబంధించిన తగిన శిక్షణ ఇచ్చి, సబ్సిడీ ద్వారా రైతులకు ఋణాలు అందించేందుకు బ్యాంకర్సు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలకు బ్యాంకర్సు తప్పనిసరిగా హాజరు అయితేనే లక్ష్యాలలో మంచి ఫలితాలు సాధించ గలమని అన్నారు. విద్యా రుణాలు, వ్యవసాయ సదుపాయాలు, స్వానిధి, రివర్సు రుణాలు, ఎంప్లాయి మెంటు జనరేషన్ రుణాలు, పీఎంఈజీపి, విశ్వకర్మ, హార్టికల్చర్ కింద ఫుడ్ ప్రాసెసింగు యూనిట్ల కోసం రుణాల మంజూరు, తదితర అన్ని రకాల పథకాలకు లక్ష్యాలను చేరుకోవాలన్నారు. 2024-25 రుణ ప్రణాళికలో నిర్దేశించిన విధంగా విద్యా, గృహా రుణాల లక్ష్యాలను సాధించలేక పోవడంపై బ్యాంకర్లను తగు కారణాలను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. 2025-26 రుణ ప్రణాళికలను ముందుగా సమగ్రంగా రూపొందించి, అన్ని వర్గాల ప్రజలు మెచ్చే విధంగా నూటికి నూరుశాతం లక్ష్యాలు సాధించేలా అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు.బ్యాంకర్ల సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు ఏ.నాగేంద్ర ప్రసాదు, యూబిఐ రీజనల్ మేనేజరు పి.సంగీత కుమారి, ఆర్బిఐ యల్డివో కె.రాజేష్, నాబార్డు డిడియం టి.అనిల్ కాంత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, డిఆర్డిఏ పిడి యం.యస్.యస్. వేణుగోపాల్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.కె.మురళీకృష్ణ, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి కె.అప్పారావు, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్సు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తే ఉద్యమం చేపడతాం

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. వాసుదేవరావు**






భీమవరం ఫిబ్రవరి 5 శ్రీ చక్ర నిర్బంధాలతో కార్మికుల హక్కులను కాల రాస్తే కార్మిక వర్గం ప్రతిఘటన తప్పదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. వాసుదేవరావు ప్రభుత్వాలకు హెచ్చరించారు బుధవారం నాడు సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రకాశం చౌక్ సెంటర్లో నిరసన ధర్నా జరిగింది ముందుగా స్థానిక సిఐటి ఆఫీస్ నుంచి ప్రకాశం చౌక్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి వాసుదేవరావు మాట్లాడారు కార్మికులు పోరాడు సాధించుకున్న 29 చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేయడాన్ని ఖండించారు కార్పొరేట్లకు ఉపయోగపడే విధంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చారని ఇవి కార్మికులకు తీవ్ర నష్టం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు బ్రిటీష్ కాలంలోనే పోరాడే చరిత్ర కార్మిక వర్గానికి ఉందని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు విన్నాడకపోతే మరో పోరాటాన్ని కార్మికులకు సిద్ధంగా ఉన్నారని వెంటనే లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చింతకాయలు బాబురావు మాట్లాడారు పోరాడు సాధించుకున్న కార్మిక చట్టాలు నిర్వీర్యం చేసి కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి తీవ్రంగా ఖండించారు ఇటీవల మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలపై భారాలు కార్పొరేట్లకు లాభాలుగా ఉందన్నారు మోడీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాల విడనాడాలని కోరారు ఏఐటీయూసీ జిల్లా జిల్లా అధ్యక్షులు కొనాల భీమారావు మాట్లాడారు మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగ, కార్మికులకు భద్రత లేదని ఆందోళన వ్యక్తం చేశారు కార్మికలు ఐక్య పోరాటాలు నిర్వహించాలని మోడీ ప్రభుత్వం మెడలవంచాలను పిలుపునిచ్చారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ మాట్లాడారు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు పై భారాలపడే విధంగా మోడీ ప్రభుత్వ పాలన ఉందని విమర్శించారు ఐక్యంగా ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పుకొట్టాలని పిలుపునిచ్చారు శ్రామిక మహిళా జిల్లా నాయకులు డి కళ్యాణి మాట్లాడారు ప్రభుత్వ రంగా నిర్వీర్యం చేసి నిరుద్యోగం పెంచుతుందని విమర్శించారు పోరాడి సాధించుకున్న ఉద్యోగాలు కార్మికులహక్కులను మోడీ ప్రభుత్వం హరిస్తుందని విమర్శించారు మోడీ ప్రభుత్వం లో మహిళలకు లక్షణం లేకుండా పోయింది అన్నారు కార్మికులను నష్టం చేసే లేబర్ కోడ్లు రద్దు చేయాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ నిరసన ధర్నాలు ప్రజా సంఘాల నాయకులు జి రామకృష్ణ ఇంజెడ్ శ్రీను సిహెచ్ రంగారావు రాజేశ్వరి మాధవి కే వెంకటేశ్వరరావు కే సోమేశ్వరరావు మంద ఏం ఆంజనేయులు డి నాగేశ్వరరావు సూరిబాబు నీలాపు రాజు బి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# హస్తకళలలో మహిళలు నైపుణ్యం పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలి: జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి








నరసాపురం ఫిబ్రవరి 5 శ్రీ చక్ర బుధవారం నరసాపురం మండలం రుస్తుంబాధలో హస్తకళల ఎగుమతి ప్రోత్సాహక సంస్థ ఈ పి సి హెచ్ అంతర్జాతీయ లేస్ ట్రెండ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆరు రోజులు పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం చివరి రోజున జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా శిక్షణ పొందిన సర్టిఫికెట్లను అందించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా హస్తకళల ఉత్పత్తులను తయారుచేసి మార్కెటింగ్ చేసే స్థాయికి మహిళలు ఎదగాలి అన్నారు చారిత్రాత్మక నేపద్యం కలిగిన నరసాపురం లేసు అల్లికలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి భౌగోళిక సూచికను అందించడం జరిగిందన్నారు. ఈ గుర్తింపు ద్వారా అంతర్జాతీయ మార్కెట్లో నరసాపురం లేసుకు ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుతో స్థానికంగా తయారైన వస్తువులను దేశంలోనే విక్రయించుట ద్వారా మన ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతుందన్నారు. హస్తకళ లేసు ఉత్పత్తులను డిజిటల్ విధానంలో విక్రయించడం ద్వారా మార్కెట్ ఆకర్షించాలని అన్నారు. వృత్తి నైపుణ్యం శిక్షణ ద్వారా లేసు అల్లికలులో మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఉత్పత్తులను మార్కెట్ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సహిస్తుందని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు వ్యాపార రంగాల్లో రాణించుటకు బ్యాంకర్లతో సంప్రదించి రుణ సదుపాయాలను కల్పించడం జరుగుతుందని చెప్పారు. నరసాపురం లేసు అల్లికలకు ఉన్న ప్రాముఖ్యతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలు గుర్తించాయన్నారు. ఇందుకు అనుగుణంగా ఈ రంగంలో ఉన్న 60వేల మంది మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వంతో పాటు అందిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్ కన్వీనర్ కలవకొలను తులసిరావు, తాహసిల్దార్ టి.రాజరాజేశ్వరి, ఈ పి సిహె ఓచ్ సబ్ కమిటీ మెంబర్ కలవకొలను రామచంద్రుడు, కలవకొలను రాజీవ్ చంద్ర, అడ్డగళ్ల బాబు, ఎస్.రాజేష్, ఎంపానల్డ్ డిజైనర్ డి సి హెచ్, ఐ ఎల్ టి సి అసిస్టెంట్ మేనేజర్ చినిమిల్లి దివాకర్, ట్రైనర్స్, లేస్ అల్లికల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం పోలీసుస్టేషన్ తనిఖీ చేసిన ఇన్స్పెక్టర్ జనరల్



రామచంద్రపురం, ఫిబ్రవరి 5(శ్రీచక్ర) ఏలూరు రేంజ్ పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ జి .వి .జి అశోక్ కుమార్ బుధవారం రామచంద్రపురం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రేంజ్ పరిధిలో శాంతి భద్రత లు పూర్తి అదుపులో ఉన్నాయని, గంజాయి డ్రగ్స్ వాడకం, సాగు తగ్గింది అన్నారు .పాత నేరస్తులు వివరాలు సేకరించి వారి పై నిఘా ఉంచాం అని సైబర్ క్రైమ్ క్రికెట్ బెట్టింగ్ నియంత్రణకు దృష్టి సారించి అధిక వడ్డీ ఆశ చూపి చైన్ లింక్ బి జినెస్ తదితర మోసాలు పై అవగాహనా సదస్సులు నిరంతరం నిరహ్వాఇస్తున్నామని తెలిపారు .మహిళలు పిల్లలపై నేరాల అదుపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు . రానున్న మహాశివరాత్రి సందర్భంగా ఎలాంటి అవంచానీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్త్ ఏర్పాట్లు చేస్తా మన్నారు .అయన వెంట కోనసీమ జిల్లా ఎస్ స్పీ బి కృష్ణ రావు ,డీఎస్ స్పీ రఘు వీర్ ,సీ ఐ వెంకట రమణ ,సబ్ డివిజన్ ప రిధి లో ని ఎస్పైలు, సీఐలు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

## రోహిత్ శర్మ రిటైర్మెంట్‌లో బిగ్ షాక్.. ఇక ఇదే ఫైనల్!




మరో రెండు వారాల్లో ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీలో.. రోహిత్ శర్మ నాయకత్వంలో టీమిండియా బరిలోకి దిగనుంది. అయితే గతేడాది టీ20 వరల్డ్ కప్ తర్వాత పొట్టి ఫార్మాట్‌కు రోహిత్ గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ ఇలాంటి సంచలన నిర్ణయమే తీసుకుంటాడని తెలుస్తోంది. ఎందుకంటే టీమిండియా భవిష్యత్ సారథ్యంతో పాటు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సీజన్, 2027 వన్డే వరల్డ్ కప్ కోసం జట్టును సిద్ధం చేసేందుకు బీసీసీఐ సమయాత్తమవుతోంది. ఇందుకోసం.. రోహిత్ తన భవిష్యత్తు ప్రణాళికలపై స్పష్టత ఇవ్వాలని బీసీసీఐ అతడిని అడిగినట్లు సమాచారం.వాస్తవానికి ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ జరిగే సమయంలోనే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలా జరగలేదు. మరి కొంత కాలం కెప్టెన్ గా, ప్లేయర్ గా సాగుతానని, ఆ తర్వాత భవిష్యత్ నిర్ణయం గురించి చెబుతానని.. రోహిత్ బీసీసీఐకి చెప్పినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఈ విషయమై నిర్ణయం తీసుకోబోతున్నాడని సమాచారం అందింది.ఒకవేళ అంతర్జాతీయ క్రికెట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటిస్తే.. అతడి స్థానంలో రెండు ఫార్మాట్లకు (వన్డే, టెస్ట్) సారథులను నియమించాలి. టెస్టులకు బుమ్రా, పంత్, యశస్వి జైస్వాల్ పేర్లను పరిశీలిస్తుండగా... వన్డేలకు గిల్, పంత్ పేరును పరిశీలిస్తున్నారట."గత సెలక్షన్ కమిటీ మీటింగ్ లో రోహిత్ శర్మతో సెలక్టర్లు, బోర్డు సభ్యులు చర్చలు జరిపారు. అప్పుడు అతడు ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత తన భవిష్యత్ ప్రణాళికలను ఎంటనేది చెప్పడానికి కాస్త సమయం కావాలని అడిగాడు. నెక్స్ట్ డబ్ల్యూటీసీ సైకిల్ తో పాటు వన్డే వరల్డ్ కప్ కోసం మేనేజ్‌మెంట్ కొన్ని ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. దీని కోసం ప్రతి ఒక్కరితో చర్చలు జరిపి, వారి అభిప్రాయలను తెలుసుకుని.. ఈ ప్రక్రియను సుజావుగా సాగేలా చూడాలనేదే బోర్డు ఉద్దేశ్యం. కెప్టెన్సీ విషయానికొస్తే.. బుమ్రాకు పగ్గాలు అప్పజెప్పడం డౌటే. ఎందుకంటే నిలకడగా ఉండే ప్లేయర్ వైపే మేనేజ్ మెంట్ మొగ్గు చూపేందుకు ఆలోచిస్తోంది. గిల్ పేరును పరిశీలించారు కానీ.. టెస్టుల్లో అతడి ప్రదర్శన యావరేజ్ గా ఉంది. రిషభ్ పంత్ కూడా బలమైన అభ్యర్థి. అతడితో పాటు యశస్వి పేరును కూడా పరిశీలిస్తున్నారు." అని ఓ బీసీసీఐ అధికారి పేర్కొన్నారు.

## 'రోహిత్, జైశ్వాల్ దెబ్బేశారు.. కనీసం మీ ఇద్దరైనా న్యాయం చేయండి!'




సీనియర్ క్రికెటర్స్ వల్ల జట్టులో యువ ఆటగాళ్లకు అవకాశాలు చేజారుతున్నాయని అన్నాడు ముంబయి చీఫ్ సెలక్టర్ సంజయ్ పాటిల్. బీసీసీఐ కండిషన్ మేరకు రీసెంట్ గా టీమిండియా స్టార్ క్రికెటర్స్ దేశవాళీ బరిలోకి దిగారు. రంజీ ట్రోఫీ మ్యాచులు ఆడారు. ఈ నేపథ్యంలో జట్టులో స్టార్ ప్లేయర్స్ కు చోటు కల్పించేందుకు.. పలువురు యంగ్ ప్లేయర్స్ బెంచ్ కే పరిమితం అవ్వాల్సి వచ్చింది. ఈ కారణంగానే సంజయ్ పాటిల్ ఈ వ్యాఖ్యలు చేశాడు.అలానే తాజాగా జరగనున్న రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌ల కోసం ముంబయి జట్టులోకి సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబె వచ్చారు. వారు నామమాత్రపు ప్రదర్శన చేయకుండా.. నాణ్యమైన ఆటతీరు కనబరిచేందుకు ప్రయత్నించాలని సూచించాడు సంజయ్ పాటిల్. ఎందుకంటే ఇటీవలే జమ్మూకశ్మీర్ తో జరిగిన మ్యాచ్ లో.. తమ జట్టులో (ముంబయి) రోహిత్ శర్మ, యశస్వి జైశ్వాల్, శ్రేయస్ అయ్యర్, అజింక్య రహానె వంటి స్టార్ ప్లేయర్లు ఉన్నప్పటికీ ఓడిపోవడం తనను తీవ్ర నిరాశకు గురి చేసిందని అన్నాడు."దేశవాళీ క్రికెట్ లోకి ఎంట్రీ ఇస్తోన్న భారత క్రికెటర్లు నాణ్యమైన ఆటతీరును ప్రదర్శించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటీవలే ఆరుగురు స్టార్ ప్లేయర్లు ఉన్న మా టీమ్.. జమ్మూకశ్మీర్ చేతిలో ఓడిపోయింది. దాని వల్ల అది తీవ్ర నిరుత్సాహానికి గురయ్యాను. అందుకే, ఇప్పుడు రంజీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడనున్న సూర్య కుమార్, దూబెకు ఓ సలహా ఇస్తున్నాను. నామమాత్రపులా కాకుండా.. నాణ్యమైన, అద్భుత ప్రదర్శన చేయాలని కోరుతున్నాను. గత మ్యాచ్‌లో స్టార్ ప్లేయర్స్ కోసం కుర్రాళ్లను బెంచ్‌కే పరిమితం చేశారు. అయినప్పటికీ గెలుపొందలేదు. కాబట్టి ముంబయి కోసం ఆడేటప్పుడు వందశాతం అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకే ప్రయత్నించండి." అని సంజయ్ పాటిల్ పేర్కొన్నాడు.

## 'రేయ్ ఎవర్రా నువ్వు'.. తొలి వన్డే ముందు టీమిండియా మెంబర్‌కు పోలీసుల షాక్

ఇంగ్లాండ్ తో జరగబోయే తొలి వన్డే మ్యాచ్ కోసం ఇప్పటికే సపోర్టింగ్ స్టాఫ్ తో కలిసి టీమిండియా నాగ్ పూర్ చేరుకుంది. అయితే వీళ్లంతా తమకు కేటాయించిన హోటల్ రూమ్స్ లోకి వెళ్లేముందు ఓ అనుకోని సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు.. సపోర్టింగ్ స్టాఫ్ లోని ఓ కీలక సభ్యుడిని లోపలికి వెళ్లనివ్వకుండా కాసేపు అడ్డగించారు. లోపలికి ప్రవేశం లేదంటూ అతడిని పంపించేందుకు నిరాకరించారు.టీమిండియా ప్లేయర్స్ అంతా తమ సపోర్టింగ్ స్టాఫ్ తో కలిసి నాగ్ పూర్ లోని హోటల్ కు బస్ లో చేరుకున్నారు. అయితే అంతా బస్ దిగి తమ లగేజ్ లతో హోటల్ లోకి వెళ్తోన్న సమయంలో.. రఘు అనే సపోర్టింగ్ స్టాఫ్ సభ్యుడు మాత్రం బస్ వెనక నుంచి లగేజ్ తీసుకుని వచ్చి జట్టుతో కలిసేందుకు ప్రయత్నించాడు. దీంతో అక్కడికి బందోబస్త్ కు వచ్చిన పోలీసులు.. అతడిని బయట వ్యక్తిగా భావించి అడ్డుకున్నారు. అతడు సపోర్టింగ్ స్టాఫ్ లోని సభ్యుడు అని తెలీక లోపలికి వెళ్లకూడదని కాసేపు వాదించారు. వెంటనే స్పందించిన ఇతర కోచింగ్ స్టాఫ్.. రఘు మా టీమ్ లోకి వ్యక్తేనంటూ పోలీసులకు చెప్పారు. దీంతో అధికారులు రఘుకు రూట్ క్లియరెన్స్ ఇచ్చారు. అతడు లోపలికి వెళ్లేందుకు అనుమతి ఇచ్చారు.గత దశాబ్ద కాలంగా రఘు.. సపోర్టింగ్ స్టాఫ్ లో కీలక సభ్యుడిగా, త్రోడౌన్ స్పెషలిస్ట్ గా రాణిస్తున్నాడు. ఆ మధ్య మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి కూడా.. టీమిండియాకు రఘు అందిస్తోన్న సేవలకుగానూ ప్రశంసలు కురిపించాడు. రఘు కర్ణాటకు చెందిన వ్యక్తి. చిన్నప్పుడు నుంచే క్రికెట్ పై మక్కువ ఉండడంతో ఇంటిని వదిలేసి క్రికెట్ ను కెరీర్ గా ఎంచుకున్నాడు.కానీ అతడికి కుటుంబం నుంచి ఎటువంటి ప్రోత్సాహం అందలేదు. ఇంటి నుంచి వచ్చేసిన తొలినాళ్లలో అతడు బస్ స్టాండ్, గుడిలో పడుకునేవాడు. ఆ తర్వాత గ్రేడ్ క్రికెట్ లో అతడి ప్రదర్శనను గుర్తించిన కర్ణాటక క్రికెట్ సంఘం అకామడేషన్ ఇచ్చింది. అయితే ఆ తర్వాత చేతికి గాయమవ్వడంతో అతడి క్రికెట్ కెరీర్ ముగిసింది. దీంతో అతడు కోచింగ్ విభాగంలోకి వెళ్లిపోయాడు.



## అభిషేక్ శర్మ అద్భుతం.. జెట్ స్పీడ్ లో ఏకంగా 38 స్థానాలు దూసుకెళ్లి..

తాజాగా విడుదల చేసిన ఐసీసీ ర్యాంకింగ్స్ లో టీమిండియా సిక్సర్ల కింగ్ అభిషేక్ శర్మ దూసుకెళ్లాడు. ఇంగ్లాండ్ పై ఐదో టీ20 లో రికార్డ్ బ్రేకింగ్ సెంచరీ బాదిన అతడు.. 829 పాయింట్లతో రెండో స్థానానికి చేరుకున్నాడు. ఏకంగా 38 స్థానాలు ఎగబాకి ఈ రెండో ర్యాంకును అందుకున్నాడు. సన్‌రైజర్స్ పార్టనర్, ఆస్ట్రేలియా స్టార్ ట్రావిస్ హెడ్ (855 పాయింట్లు) తన అగ్రస్థానాన్ని కాపాడుకున్నాడు. అతడి కన్నా కేవలం 26 పాయింట్లు వెనుకంజలో మాత్రమే ఉన్నాడు అభిషేక్ శర్మ. అభిషేక్ శర్మ కేవలం బ్యాటింగ్ ర్యాంకింగ్స్ లో మాత్రమే కాదు.. ఆల్ రౌండర్ విభాగంలోనూ 31 స్థానాలు ఎగబాకి 13వ ర్యాంకుకు చేరుకున్నాడు.బ్యాటింగ్ విభాగంలో టాప్ -5లో అభిషేక్ శర్మతో పాటు మరో ఇద్దరు టీమిండియా ప్లేయర్స్ కూడా చోటు సంపాదించుకున్నారు. తిలక్ వర్మ (803 పాయింట్లు) మూడో స్థానాన్ని దక్కించుకోగా.. టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఐదో స్థానంలో నిలిచాడు. హార్దిక్ పాండ్య ఐదు స్థానాలు ఎగబాకి 51వ ర్యాంకుకు చేరుకోగా, శివమ్ దూబె ఏకంగా 38 స్థానాలను దాటుకుని వెళ్లి 58వ స్థానంలో నిలిచాడు.బౌలింగ్ విభాగంలో.. ఇంగ్లాండ్ పై ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన వరుణ్ చక్రవర్తి మూడు స్థానాలు ఎగబాకి మూడో ర్యాంక్‌కు చేరుకున్నాడు. వెస్టిండీస్ బౌలర్ అకీల్ హుసేన్ (707 పాయింట్లతో) టాప్ ప్లేస్ లో నిలిచాడు. అదిల్ రషీద్, వరుణ్ చక్రవర్తి చెరో 705 పాయింట్లతో రెండు, మూడు స్థానాలను సంపాదించుకున్నారు. రవి బిష్ణోయ్ (671 పాయింట్లు) నాలుగు స్థానాలు ముందుకు జరిగి ఆరో ర్యాంకులో నిలిచాడు.రోహిత్ శర్మకు కెప్టెన్‌గా ఇదే చివరి టోర్నీ: సురేశ్ రైనా"రోహిత్ శర్మకు కెప్టెన్‌గా ఇదే చివరి టోర్నీ: సురేశ్ రైనా"టెస్టుల్లో.. బ్యాటింగ్ విషయానికొస్తే ఇంగ్లాండ్ జో రూట్ (895) అగ్రస్థానంలో ఉన్నాడు. టాప్ -10లో కేవలం ఇద్దరు భారత బ్యాటర్లు మాత్రమే ఉండగా.. వారిలో నాలుగో స్థానంలో యశస్వి జైస్వాల్ (847), 9వ స్థానంలో రిషభ్ పంత్ (739) నిలిచారు. బౌలింగ్ విభాగంలో బుమ్రా (908) టాప్ పొజిషన్ లో నిలిచాడు. జడేజా (745) తొమ్మిదో స్థానాన్ని దక్కించుకున్నాడు.




## 'నేనేరా బాద్ షా.. నాకన్నా తోపుగాడు లేడిక్కడ' - రొనాల్డో




దశాబ్దకాలంగా ఫుట్‌బాల్ ప్రపంచంలో రారాజులాగా వెలుగొందుతున్నారు అర్జెంటీనా స్టార్ లియోనల్ మెస్సి, పోర్చుగల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో. ప్రపంచవ్యాప్తంగా వీరిద్దరు తమ ఆటతీరుతో కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. మరి వీరిద్దరిలో ఎవరు గొప్ప? అంటే టక్కున ఓ పేరు చెప్పడం కష్టమే.అభిమానుల్లోనూ లియోనల్ మెస్సి-రొనాల్డోలో ఎవరు గొప్ప అనే చర్చ ఎప్పుడూ నడుస్తూనే ఉంటుంది. అయితే తాజాగా తానే గొప్ప అని అంటున్నాడు రొనాల్డో. ఆటలో తానే అత్యుత్తమం అని చెప్పాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ విధంగా చెప్పుకొచ్చాడు."ఫుట్‌బాల్ చరిత్రలోనే నేనే బెస్ట్ ప్లేయర్. ఇప్పటి వరకు నాకన్నా ఉత్తమమైన ప్లేయర్ ను చూడలేదు. మనసులో నుంచి చెబుతోన్న మాట ఇది. గణాంకాలు ఆధారంగానే ఇలా చెబుతున్నాను. ఫుట్‌బాల్ లో ఎన్నో ఘనతలు అందుకున్నాను. పెనాల్టీ, లెఫ్ట్ ఫుట్, హెడర్, ఫ్రీకిక్స్.. సహా ఎన్నో షాట్లతో గోల్స్ చేశాను. మొత్తంగా 923 గోల్స్ బాదాను. నేను ఓ పరిపూర్ణమైన ఆటగాడిని. అభిమానులు ఇతరుల పేర్లు చెబితే వారి అభిప్రాయాన్ని గౌరవిస్తాను." అని రొనాల్డో వెల్లడించాడు.మెస్సీతో తనకున్న అనుబంధం గురించి కూడా వివరించాడు రొనాల్డో. "మెస్సీతో నాకెప్పుడూ ఎలాంటి సమస్యలు రాలేదు. అంతా మంచిగానే సాగుతోంది. అప్పట్లో అయితే భలే సరదాగా కూడా ఉండేవాళ్లం." అని అన్నాడు.మెస్సీ - రొనాల్డోకు సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ ఉంది. అయితే ఈ సోషల్ మీడియాలో రొనాల్డోనే టాప్ ప్లేస్ లో ఉన్నాడు. రొనాల్డోకు ప్రపంచంలోనే అత్యధిక మంది 648 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు. మెస్సికి 504 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.




## అనుకున్నట్టే అయిందిగా.. ఆస్ట్రేలియాకు భారీ దెబ్బ పడింది!


క్రికెట్ అభిమానులు అనుకున్నట్టే జరిగింది! ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియాకు గట్టి ఎదురుదెబ్బే తగిలేతట్టుంది. మరో రెండు వారాల్లో ప్రారంభం కానున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ప్యాట్ కమిన్స్ దూరం కావడం దాదాపుగా ఖాయమని తెలిసింది. ఈ విషయాన్ని ఆస్ట్రేలియన్ కోచ్ ఆండ్రూ మెక్ డొనాల్డ్ చెప్పాడు. అతడి స్థానంలో కెప్టెన్ గా జట్టును ఎవరు నడిపిస్తారనే విషయాన్ని కూడా తెలిపాడు.గత కొంత కాలంగా కమిన్స్ చీలమండ సమస్యతో ఇబ్బంది పడుతోన్న సంగతి తెలిసిందే. టీమిండియాతో జరిగిన బోర్డర్-గావస్కర్ ట్రోఫీ తర్వాత ఈ నొప్పి మళ్లీ తిరగబెట్టింది. పైగా అదే సమయంలో కమిన్స్ భార్య రెండో బిడ్డకు జన్మనిచ్చింది. ఈ కారణంగా అతడు శ్రీలంకతో జరిగే టెస్టు సిరీస్‌కు దూరమయ్యాడు. దీంతో కమిన్స్ స్థానంలో లంక సిరీస్‌కు స్టీవ్ స్మిత్ సారథిగా ఎంపికయ్యాడు.ఛాంపియన్స్ ట్రోఫీ ముందు కమిన్స్ గాయం మళ్లీ తిరగబెట్టడం ఆసీస్ క్రికెట్ ఫ్యాన్స్ ను ఆందోళనకు గురి చేసింది. దీంతో అతడు ఈ మెగా టోర్నీలో ఆడతాడా? లేదా? అని కలవరపడ్డారు. అయితే ఆ అనుమానాలకు తెరదించుతూ అతడి నేతృత్వంలోనే ఛాంపియన్స్ ట్రోఫీ జట్టును ప్రకటించింది ఆసీస్ క్రికెట్ బోర్డ్. కానీ ఇప్పుడు మళ్లీ అతడు ఛాంపియన్స్ ట్రోఫీ ఆడకపోవచ్చని.. ఆసీస్ కోచ్ ఆండ్రూ మెక్ డొనాల్డ్ హింట్ ఇచ్చారు.తాజాగా లంకతో జరిగే వన్డే సిరీస్ కోసం ఆస్ట్రేలియా స్క్వాడ్ బయలుదేరింది. అందులో పాట్ కమిన్స్ లేదు. ఈ విషయమై ఆండ్రూ మెక్ డొనాల్డ్ మాట్లాడుతూ.. "పాట్ కమిన్స్ ఇప్పట్లో తన బౌలింగ్ ను మళ్లీ ప్రారంభించలేదు. అతడు గాయం ఇంకా తగ్గలేదు. అందుకే ఇప్పుడు మాకో కెప్టెన్ అవసరం. స్టీవ్ స్మిత్ లేదా ట్రావిస్ హెడ్ ఒకరిని ఎంపిక చేయాలని చర్చలు జరుగుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ నాటికి వారిని సిద్ధం చేయాలి." అని పేర్కొన్నాడు.



### అతడిపై ప్రశంసలు

ఇంకా స్మిత్ నాయకత్వ లక్షణాలపై ప్రశంసలు కురిపించాడు ఆండ్రూ మెక్ డొనాల్డ్. లంకతో జరిగిన తొలి టెస్ట్ తో స్మిత్ అద్భుతంగా రాణించాడని చెప్పిన అతడు.. అంతర్జాతీయ వన్డేల్లో స్మిత్ ప్రదర్శన బాగుందని పొగిడాడు.

# ఉదయాన్నే ఈ సంకేతాలు కనిపిస్తున్నాయా? అయితే డయాబెటిస్ తిష్ట వేసినట్లే!




డయాబెటిస్ అనేది శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే ఇన్సులిన్ హార్మోన్ ప్రభావితమయ్యే దీర్ఘకాలిక వ్యాధి. ఇన్సులిన్ సరిపడకపోతే లేదా శరీరం దానిని సరిగ్గా ఉపయోగించకపోతే రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరిగిపోతుంది, ఇది ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. డయాబెటిస్ ఉన్న వ్యక్తులు ఉదయాన్నే కొన్ని ప్రత్యేకమైన సంకేతాలను కనిపిస్తాయి. ఈ సంకేతాలను గుర్తించడం ద్వారా, డయాబెటిస్‌ను ముందుగానే గుర్తించి చికిత్స ప్రారంభించవచ్చు. డయాబెటిస్ రోగులలో ఉదయాన్నే కనిపించే సంకేతాలు: అధిక దాహం: డయాబెటిస్ ఉన్న వ్యక్తులు ఉదయాన్నే చాలా దాహంగా ఉంటారు. రాత్రిపూట ఎక్కువసార్లు మూత్రవిసర్జన చేయడం వల్ల శరీరం డీహైడ్రేట్ అవుతుంది, దీనివలన దాహం వేస్తుంది. ంతెలంగాణకు శుభవార్త చెప్పిన మోదీ, దశ తిరిగినట్టే తరచుగా మూత్రవిసర్జన: డయాబెటిస్ ఉన్న వ్యక్తులు రాత్రిపూట , ఉదయాన్నే తరచుగా మూత్రవిసర్జన చేస్తారు. రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల మూత్రపిండాలు ఎక్కువ నీటిని ఫిల్టర్ చేస్తాయి, దీనివలన తరచుగా మూత్రవిసర్జన వస్తుంది. అలసట: డయాబెటిస్ ఉన్న వ్యక్తులు ఉదయాన్నే చాలా అలసిపోయినట్లు అనిపిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల కణాలు శక్తిని ఉత్పత్తి చేయలేవు, దీనివలన అలసట కలుగుతుంది.“హీరో, హీరోయిన్స్ సిక్రెట్‌గా తినే బ్రేక్ ఫాస్ట్ ఇదే!” తలనొప్పి: డయాబెటిస్ ఉన్న వ్యక్తులు ఉదయాన్నే తలనొప్పితో బాధపడవచ్చు. రక్తంలో చక్కెర స్థాయి హెచ్చుతగ్గుల కారణంగా తలనొప్పి వస్తుంది. : రథసప్తమి రథ గోవిందా.. పొటెత్తిన తిరుమల।5 కంటి చూపు మందగించడం: డయాబెటిస్ ఉన్న వ్యక్తులకు ఉదయాన్నే కంటి చూపు మందగించినట్లు అనిపించవచ్చు. రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల కంటిలోని రక్త నాళాలు దెబ్బతింటాయి, దీనివలన చూపు మందగిస్తుంది. చేతులు , కాళ్ళలో తిమ్మిరి: డయాబెటిస్ ఉన్న వ్యక్తులు ఉదయాన్నే చేతులు, కాళ్ళలో తిమ్మిరిని అనుభవించవచ్చు. రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల నరాలు దెబ్బతింటాయి, దీనివలన తిమ్మిరి వస్తుంది. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ “ఈ ఆహారాలతో క్యాన్సర్ రిస్క్... తినటం మానేయండి!” గాయాలు మానకపోవడం: డయాబెటిస్ ఉన్న వ్యక్తులకు గాయాలు మానడానికి ఎక్కువ సమయం పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల రక్త ప్రవాహం తగ్గుతుంది, దీనివలన గాయాలు త్వరగా మానవు. చర్మంలో మార్పులు: డయాబెటిస్ ఉన్న వ్యక్తులకు చర్మం పొడిగా , దురదగా ఉండవచ్చు. రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల చర్మం తేమను కోల్పోతుంది, దీనివలన చర్మం పొడిగా మారుతుంది. బరువు తగ్గడం: డయాబెటిస్ ఉన్న వ్యక్తులు కారణం లేకుండా బరువు తగ్గుతారు. రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల శరీరం క్యాలరీలను ఉపయోగించలేకపోతుంది, దీనివలన బరువు తగ్గుతారు. ఈ సంకేతాలు డయాబెటిస్ యొక్క ఖచ్చితమైన సూచనలు కాకపోవచ్చు, కానీ అవి కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం. డయాబెటిస్‌ను ముందుగానే గుర్తిస్తే, చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

# హీరో, హీరోయిన్స్ సిక్రెట్‌గా తినే బ్రేక్ ఫాస్ట్ ఇదే!

చద్దన్నం.. ఈ పేరు వింటేనే చాలా మందికి నోరూరిపోతుంది. పల్లెటూర్లలో ప్రతి ఒక్కరికీ చద్దన్నం సుపరిచితమే. రాత్రి మిగిలిన అన్నాన్ని నీళ్లలో లేదా పెరుగులో నానబెట్టి ఉదయాన్నే తినడాన్ని చద్దన్నం అంటారు. దీన్ని పేదవాడి ఆహారంగా చాలా మంది భావిస్తారు. కానీ చద్దన్నంలో పోషకాలు అధికంగా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీనిని ఇప్పుడు సినీ నటీనటులు సైతం ఉదయాన్నే తింటున్నారు. జగపతిబాబు, సమంత, నిధి అగర్వాల్‌తో సహా పలువురు ప్రముఖులు కొన్ని సందర్భాల్లో వారే స్వయంగా వెల్లడించారు. చద్దన్నం తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. అన్నంత పనీ చేసిన ట్రంప్-భారత్ కు బయలుదేరిన తొలి ఫ్లైట్..! చద్దన్నంలో పోషకాలు: చద్దన్నంలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా, ఇది విటమిన్ బి12 కు గొప్ప మూలం. దీనిలో విటమిన్ బి, ఐరన్, పొటాషియం , కాల్షియం వంటి ఖనిజాలను కలిగి ఉంటుంది. అంతేకాకుండా, చద్దన్నంలో ప్రోబయోటిక్స్ కూడా ఉంటాయి, ఇవి జీర్ణక్రియకు సహాయపడతాయి. చద్దన్నం తినడం వల్ల కలిగే కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు“ఈ ఆహారాలతో క్యాన్సర్ రిస్క్... తినటం మానేయండి!” చద్దన్నంలో ఉండే ప్రోబయోటిక్స్ జీర్ణక్రియకు సహాయపడతాయి. ఇది మలబద్ధకం , ఇతర జీర్ణ సంబంధిత సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. దీనిలో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ఇది రోజంతా చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. చద్దన్నం శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. ఇది వేసవిలో వడదెబ్బను నివారించడానికి సహాయపడుతుంది. చద్దన్నంలో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇది వివిధ రకాల వ్యాధుల నుండి శరీరాన్ని రక్షిస్తుంది.చద్దన్నంలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది, ఇది ఎముకలను బలపరుస్తుంది. ఇది బోలు ఎముకల వ్యాధిని నివారించడానికి సహాయపడుతుంది. దీనిలోని పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడానికి సహాయపడుతుంది. చద్దన్నంలో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీనిలో ఉండే కాల్షియం ఎముకలను బలపరుస్తుంది. జుట్టుకు పోషణను అందిస్తుంది , దానిని బలపరుస్తుంది. చద్దన్నం ఎలా తయారవుతుంది? జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ “ఈ నూనె వాడితే నవ యవ్వనం, సౌందర్యం డబుల్!” రాత్రి వండిన అన్నాన్ని నీటిలో లేదా పెరుగులో నానబెట్టి ఉదయాన్నే తినడాన్ని చద్దన్నం అంటారు. ఇలా నానబెట్టడం వల్ల అన్నంలో కొన్ని మార్పులు జరుగుతాయి, ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దీనిని ఉదయాన్నే ఖాళీ కడుపుతో తినడం మంచిది. మీరు దీన్ని పెరుగుతో లేదా నీళ్లతో కలిపి తినవచ్చు. మీరు కావాలంటే కొంచెం ఉప్పు మరియు ఉల్లిపాయ కూడా కలుపుకోవచ్చు.




# ఈ నూనె వాడితే నవ యవ్వనం, సౌందర్యం డబుల్!


లామంది నేటి రోజుల్లో అందం కోసం చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. రకరకాల మాయిశ్చరైజింగ్ ప్రొడక్ట్స్ ఉపయోగిస్తున్నారు. అంతే కాదు చాలా యాంటీ ఏజింగ్ క్రీములను కూడా ఉపయోగిస్తున్నారు. ముఖం మీద ముడతలు రాకుండా, అకాల వృద్ధాప్యం రాకుండా చాలా జాగ్రత్తలే తీసుకుంటున్నారు. అయితే వృద్ధాప్యం త్వరగా రాకుండా నివారించటం కోసం కొన్ని రకాల ఆయిల్స్ వాడుతున్నారు. అటువంటి వాటిలో ఒక బెస్ట్ ఆయిల్ గురించి ఈ రోజు మనం తెలుసుకుందాం. గంధపు నూనెతో చాలా లాభాలు గంధపు నూనె యాంటీ ఏజింగ్ ఆయిల్ గా చాలా బాగా పని చేస్తుంది. గంధపుచెట్టు నుండి గంధపు నూనెను తయారు చేస్తారు. గంధపు చెక్కల నుండి తయారయ్యే ఈ సుగంధ భరితమైన గంధపు నూనె మన చర్మ ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తుంది.. ఈ నూనె అన్ని శారీరక, మానసిక రుగ్మతల యొక్క చికిత్సల కోసం ఆయుర్వేద ఔషధాలలో ఉపయోగిస్తారు. గంధపు నూనెను మానసికంగా మనం రిలాక్స్ అవ్వటానికి ఉపయోగిస్తారు. తెలంగాణకు శుభవార్త చెప్పిన మోదీ, దశ తిరిగినట్టే గంధపు నూనె సహజమైన మాయిశ్చరైజర్ గంధపు నూనె ఒక అద్భుతమైన సహజమైన మాయిశ్చరైజర్ గా పనిచేస్తుంది. గంధపు నూనెలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది శరీరంపై వచ్చే రాష్ మరియు వాపు వంటి సమస్యలను నివారిస్తుంది. ఇది శరీరాన్ని డీహైడ్రేట్ గా ఉంచుతుంది.అన్నిటికంటే ముఖ్యంగా గంధపు నూనెలో ఉంటే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఏజింగ్ లక్షణాలు త్వరగా రాకుండా కాపాడతాయి. చర్మానికి, జుట్టుకు బెస్ట్ గంధం నూనె గంధపు నూనెలో యాంటీ బ్యాక్టీరియల్ తో పాటు యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. ఇవి మన ముఖంపై వచ్చే మొటిమలను నయం చేయడానికి చర్మం పై ఉన్న మచ్చలు, మరకలను తొలగించడానికి ఉపయోగపడతాయి. గంధపు నూనెలో ఆస్ట్రింజెంట్ గుణాలు ఉంటాయి. ఇవి చర్మ దృఢత్వాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడతాయి. చర్మానికి, జుట్టుకి, ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయడానికి మాత్రమే కాకుండా దీనిని అందం ఇనుమడింప చేయడానికి కూడా ఉపయోగిస్తారు. 5 5 గంధపు నూనెతో ఈ సమస్యలకు పరిష్కారం గంధపు నూనెతో ఎగ్జిమా, సోరియాసిస్ వంటి అనేక చర్మ సంబంధిత సమస్యలు తగ్గుతాయి . ఇది చర్మం యొక్క అకాల వృద్ధాప్యాన్ని నివారిస్తుంది. త్వరగా ముసలితనం రాకుండా చేస్తుంది . గంధపు నూనెను రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల స్కిన్ టోన్ మెరుగుపడుతుంది . కాబట్టి అనేక సమస్యలకు గంధపు నూనె చక్కని పరిష్కారం. వాడే ముందు. కాస్త చేతికి రాసుకుని టెస్ట్ చేసుకున్నాకే మీ స్కిన్ కు సరిపడితేనే వాడండి.



# పాలల్లో అరటిపండు కలిపి తీసుకుంటే రక్తపోటునే కాదు.. ఇంకా మరెన్నో సమస్యలకు చెక్..!



పాలల్లో అరటిపండు కలిపి తీసుకోవడం అనేది చాలా మందికి ఇష్టమైన విషయం. ఇది రుచికరమైనది మాత్రమే కాకుండా, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఈ కలయికలో అనేక పోషకాలు ఉంటాయి, ఇవి మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. పాలు - అరటిపండు రెండూ కూడా పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి , ఇతర ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. అరటిపండులో పొటాషియం, ఫైబర్, విటమిన్ సి , విటమిన్ బి6 ఉంటాయి. ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల మన శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందుతాయి. తక్షణ శక్తి: అరటిపండులో సహజ చక్కెరలు ఉంటాయి, ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. పాలలో ప్రోటీన్ ఉండటం వల్ల శక్తి మరింత సేపు నిలుస్తుంది. వ్యాయామం చేసే ముందు లేదా తర్వాత ఈ కలయిక తీసుకోవడం వల్ల శరీరం త్వరగా కోలుకుంటుంది. ఏపీకి భారీ వరం ప్రకటించిన మోదీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: అరటిపండులో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. పాలలో ప్రోబయోటిక్స్ ఉంటాయి, ఇవి పేగులోని మంచి బ్యాక్టీరియాను పెంచడానికి సహాయపడతాయి. ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. ఎముకలను బలపరుస్తుంది: పాలలో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి, ఇవి ఎముకలను బలపరుస్తాయి. అరటిపండులో పొటాషియం ఉండటం వల్ల కాల్షియం నష్టం తగ్గుతుంది. ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల ఎముకలు మరింత ధృడంగా తయారవుతాయి. రక్తపోటును నియంత్రిస్తుంది: అరటిపండులో పొటాషియం అధికంగా ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడానికి సహాయపడుతుంది. పాలలో కాల్షియం కూడా రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. “బరువును, బ్యాడ్ కొలెస్ట్రాల్ ను తగ్గించే మహత్తు దీనికే!” కండరాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: పాలలో ప్రోటీన్ మరియు అరటిపండులో కార్బోహైడ్రేట్లు కండరాల పెరుగుదలకు మరియు మరమ్మత్తుకు సహాయపడతాయి. వ్యాయామం తర్వాత ఈ కలయిక తీసుకోవడం వల్ల కండరాలు త్వరగా కోలుకుంటాయి. నిద్రను మెరుగుపరుస్తుంది: పాలలో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది, ఇది నిద్రను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. అరటిపండులో మెగ్నీషియం ఉండటం వల్ల కండరాలు సడలవుతాయి మరియు నిద్ర బాగా వస్తుంది. జుట్టు, చర్మానికి మంచిది: పాలు , అరటిపండు రెండింటిలోనూ విటమిన్లు మరియు ఖనిజాలు ఉంటాయి, ఇవి చర్మానికి ఆరోగ్యకరమైనవి. ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల చర్మం మెరిసేలా ఉంటుంది. జుట్టుకు మంచిది. ఈ రెండింటిలోనూ విటమిన్లు మరియు ఖనిజాలు ఉంటాయి, ఇవి జుట్టుకు కూడా మంచివి. ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల జుట్టు పెరుగుదల ఆరోగ్యంగా ఉంటుంది “చియా విత్తనాలను ఈ ఆహారాలతో కలిపి ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దు.. తిన్నారో?” అయితే కొంతమందికి పాలు , అరటిపండు కలిపి తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు రావొచ్చు. అలాంటి వారు ఈ కలయికను నివారించాలి. మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, ఈ కలయికను తీసుకునే ముందు డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.




# వార్ 2 ఎన్టీఆర్ రోల్.. అసలు మ్యాటర్ ఇదన్నమాట




యంగ్ టైగర్ ఎన్టీఆర్ హిందీ డెబ్యూ సినిమా వార్ 2 గురించి సినీ ప్రేమికుల్లో భారీ ఆసక్తి నెలకొంది. హృతిక్ రోషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్‌కి నేషనల్ లెవెల్‌లో భారీ హైప్ క్రియేట్ అయింది. యశ్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ బిగ్ బడ్జెట్ సినిమా ప్రస్తుతం ముంబైలో షూటింగ్ దశలో ఉంది. బాలీవుడ్‌లో ఎన్టీఆర్‌కు ఇది తొలి చిత్రం కావడంతో పాటు, అతని రోల్ గురించి వస్తున్న రూమర్స్ సినిమాపై మరింత క్యూరియాసిటీ పెంచుతున్నాయి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రూపొందుతున్న వార్ 2లో ఎన్టీఆర్ నెవ్వర్ బిఫోర్ అనేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్ పోషించనున్నట్లు సమాచారం. ఈ సినిమాలో ఆయన భారత రా (ఖీంచి) ఏజెంట్‌గా కనిపించనున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఇది ఓ సాధారణ రా ఏజెంట్ పాత్ర కాదని, కాస్త డిఫరెంట్ క్యారెక్టర్ అని తెలుస్తోంది. బాలీవుడ్‌లో తెలుగు హీరోల మార్కెట్ పెరుగుతున్న తరుణంలో, ఎన్టీఆర్ కేవలం ఓ సపోర్టింగ్ రోల్ మాత్రమే చేయడం లేదని, కథకు కీలకమైన క్యారెక్టర్‌లో నటిస్తున్నారని ఫిలింనగర్ వర్గాలు చెబుతున్నాయి. . సూపర్ స్టార్ మూవీ అరుదైన రికార్డ్ తాజాగా, ఎన్టీఆర్ పాత్ర గురించి ఆసక్తికరమైన సమాచారం వెలుగులోకి వచ్చింది. సినిమాలో విరేంద్ర రఘునాథ్ అనే రోల్ చేస్తుండగా, ఇది ఒకప్పటి సౌత్ రా ఏజెంట్‌గా ఉంటుందని, అయితే ఏదో కారణంతో అతను రౌగ్ గా, అంటే ద్రోహం చేసిన ఏజెంట్‌గా మారతాడని సమాచారం. అంటే, ఈ సినిమాలో ఎన్టీఆర్ విలన్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఇది పూర్తిగా నెగటివ్ క్యారెక్టర్ కాదని, కానీ హృతిక్ రోషన్‌తో తలపడే కీలకమైన యాంగిల్ ఉంటుందని తెలుస్తోంది. అవుట్‌పుట్‌పై ఏమన్నారంటే.. బాలీవుడ్‌లో విలన్ క్యారెక్టర్‌లో తెలుగు హీరో నటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. హృతిక్ రోషన్ హీరోగా వార్ 2లో ఎన్టీఆర్‌తో తలపడే సీక్వెన్స్‌లు భారీ స్కేల్‌లో తెరకెక్కిస్తున్నట్లు టాక్. బాలీవుడ్ యాక్షన్ సినిమాలకు ఉన్న క్రేజ్, టెక్నికల్ స్టాండర్డ్స్ మామూలుగా ఉండవు. అలాంటిది ఎన్టీఆర్‌కి సరిపడేలా హై ఒక్టేన్ ఫైట్ సీక్వెన్స్‌లు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. మరీ ముఖ్యంగా, ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్ర కథలో కీలకమైన ట్విస్ట్‌గా మారబోతుందట. కియారా అద్వాని ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె ఎన్టీఆర్‌కు సంబంధించిన పాత్రలో కీలకంగా ఉండనుందా, లేదా హృతిక్ రోషన్‌తో జోడీగా నటిస్తున్నదా అన్నది క్లారిటీ రావాల్సి ఉంది. మొత్తానికి వార్ 2లో ఎన్టీఆర్ పాత్ర గురించి వచ్చిన తాజా లీక్ అభిమానుల్లో అంచనాలను తారాస్థాయికి తీసుకెళ్లింది. సినిమా రిలీజ్ అయ్యేలోపు మరిన్ని ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ రావొచ్చని బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ముంబైలో షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాను 2025 చివర్లో లేదా 2026 ప్రారంభంలో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. యశ్ రాజ్ ఫిలిమ్స్ భారీ స్థాయిలో ఈ ప్రాజెక్టును నిర్మిస్తుండటంతో, వార్ 2 భారతీయ సినిమా ఇండస్ట్రీలో మరో పాన్ ఇండియా బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అవుతుందనే నమ్మకం ఉంది. మరి, ఎన్టీఆర్ హిందీ ఎంట్రీ ఏ రేంజ్‌లో ఉండబోతోందో చూడాలి.



# లైలా సెన్సార్ టెన్షన్.. ఏమవుతుందో..

టాలీవుడ్‌లో ఇటీవల ం సర్టిఫికెట్ సినిమాల హవా పెరిగింది. ఒకప్పుడు కుటుంబ ప్రేక్షకులు దూరంగా ఉంటారనే భయంతో దర్శకనిర్మాతలు ఈ సర్టిఫికెట్‌ను నివారించేవారు. ఫ్యామిలీ ఆడియెన్స్ సపోర్ట్ దొరికితే బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ ఏ స్థాయిలో వస్తాయో ఇటీవల సంక్రాంతికి వస్తున్నాం సినిమా నిరూపించింది. క్లీన్ జ సెన్సార్ వస్తే ఒకప్పుడు నిర్మాతలు చాలా హ్యాపీగా ఫీల్ అయ్యేవారు. ఇక జ/ం వచ్చినా కూడా కంగారు పడిన వారు ఉన్నారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ం సెన్సార్ లభిస్తే అసలు బజ్ దానితోనే క్రియేట్ అవుతుంది అనేలా ఓ ఇన్ డైరెక్ట్ కాన్ఫిడెన్స్ తో రిస్క్ తీసుకుంటున్నారు. బ్లడ్ బాత్ ఊచకోత రొమాంటిక్ డోస్ ఎక్కువైనా కంటెంట్ కు తగ్గట్టుగా ఉంటే ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు.ఆ రూట్లో వచ్చిన యానిమల్ సినిమా రికార్డుల మోత మోగించింది, బేబీ సినిమా సెన్సేషన్‌గా మారింది. ఈ రెండు సినిమాలూ ఆ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ ప్రేక్షకులు విరగబడి వీటిని ఆదరించారు. అందుకే ప్రస్తుతం ఈ తరహా సినిమాలకు ఓ ప్రత్యేకమైన మార్కెట్ ఏర్పడింది. అయినప్పటికీ ఓ వర్గం టాలీవుడ్ స్టార్ హీరోలు ఇప్పటికీ ం సర్టిఫికెట్ పై భయంతోనే ఉన్నారు. కుటుంబ ప్రేక్షకుల ఆదరణ కోల్పోతారేమో అనే అనుమానంతో తమ కథలపై సెన్సార్ ప్రభావం పడకుండా చూసుకుంటున్నారు. ఇప్పుడు అదే సమస్యను ఎదుర్కొంటోంది లైలా మూవీ యూనిట్. విశ్వక్ సేన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని సాహు గారపాటి నిర్మిస్తున్నారు. మొదట్నుంచీ ఈ సినిమా గురించి ఎన్నో ఊహాగానాలు వినిపించాయి. ఫస్ట్ లుక్ నుంచే ఇది ఓ డిఫరెంట్ సినిమా అనే టాక్ వచ్చింది. ఇప్పుడు సినిమా సెన్సార్ స్టేజ్‌కు వచ్చేసింది. అయితే జ/ం వస్తుందా? ం వస్తుందా? అనే విషయంలో చిత్రబృందం టెన్షన్‌లో పడింది అని అంటున్నారు . సినిమా కంటెంట్ రీత్యా కొన్ని సీన్స్ మామూలుగా లేవని తెలుస్తోంది. అయితే కొన్ని హాస్యప్రధానమైన సన్నివేశాల్లో బోల్డ్ టచ్ ఉండటంతో సెన్సార్ బోర్డ్ ఎలా రియాక్ట్ అవుతుందో చూడాలి. విశ్వక్ సేన్ ఈ సినిమాలో చాలా సేపు లేడీ గెటప్‌లో కనిపించనున్నాడు. ఇటీవల కాలంలో టాలీవుడ్‌లో ఇలాంటి యాంగిల్‌ను పెద్దగా ఎవరూ ఎక్స్‌ప్లోర్ చేయలేదు. ఈ గెటప్‌లో ఉండే కొన్ని కామెడీ సీన్స్ కాస్త బోల్డ్ హ్యూమర్‌తో నిండివున్నట్లు సమాచారం. దీంతో సెన్సార్ బోర్డ్ ఎలా స్పందిస్తుందో అనే ఉత్కంఠ నెలకొంది. ఎలాంటి కట్ లేకుండా ఎ సర్టిఫికెట్ వస్తే ఓకే కానీ, కొన్ని కీలకమైన సీన్స్ కట్ చేయిస్తే చిత్రబృందం ఆ నిర్ణయాన్ని ఎలా తీసుకుంటుందన్నది చూడాలి. ఇటీవలే విడుదలైన ట్రైలర్ చూసిన వారంతా సినిమాలో ఉన్న కామెడీ మేజర్ హైలైట్ అని చెబుతున్నారు. విశ్వక్ తన పాత్ర కోసం పూర్తిగా ట్రాన్స్ఫర్మేషన్ అవ్వడం, లేడీ గెటప్‌లో నవ్వులు పండించడమే కాకుండా, ప్రేక్షకులను కొత్తదనం అనిపించేలా చేయడం ప్రత్యేకంగా నిలిచే అంశాలుగా మారాయి. ఒకవేళ ఈ పాత్ర కరెక్ట్‌గా ప్రేక్షకులకు కనెక్ట్ అయితే, ఈ సినిమా విష్వక్ కెరీర్‌లో మరో ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటివరకు టాలీవుడ్‌లో బోల్డ్ కాన్సెప్ట్ సినిమాలకు పెద్దగా ఆదరణ రాలేదు. కానీ మారిన ట్రెండ్ చూస్తుంటే, లైలా సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయనే అభిప్రాయం ఉంది. విశ్వక్ కూడా ఈ సినిమాపై చాలా నమ్మకంతో ఉన్నాడు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మాట్లాడుతూ, ఇది తనకు ఓ కొత్త ప్రయోగమని, ప్రేక్షకులు తాను ఎప్పుడూ లేని విధంగా కొత్త యాంగిల్‌లో చూస్తారని చెప్పాడు. ఈ సినిమా విషయంలో టెన్షన్ ఎక్కడంటే, ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి సినిమాకు స్పందన ఎలా ఉంటుందనేదే. యువతకు, మల్టీప్లెక్స్ ఆడియన్స్‌కు అయితే ఈ జోనర్ కొత్త అనుభూతినిస్తుందనడంలో సందేహం లేదు. సెన్సార్ కమిటీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో, దాన్ని చిత్రబృందం ఎలా హ్యాండిల్ చేస్తుందో చూడాలి. ఇక అన్నీ అనుకున్నట్లు జరిగితే మాత్రం ఇది మరో బిగ్ హిట్ అవుతుందని అనిపిస్తోంది.




# జపాన్ లో నాని హంగామా ఇదే తొలిసారా?



టాలీవుడ్ హీరోలు పాన్ ఇండియాని దాటి పాన్ వరల్డ్ కే రీచ్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభాస్, బన్నీ, ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోలకు విదేశాల్లోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. జపాన్, థాయ్లాండ్, మలేషియా, రష్యా లాంటి దేశాల్లోనూ ఈ నయా హీరోల చిత్రాలు రిలీజ్ అవుతున్నాయి. అక్కడ బ్లాక్ బస్టర్ అందుకుంటున్నారు. దీంతో విదేశాల నుంచి భారీ ఎత్తున అభిమానులు ఏర్పడుతున్నారు. ప్రభాస్, తారక్ లకు అయితే డైహార్డ్ ఫ్యాన్సే ఉన్నారు. దేశాల నుంచి హైదరాబాద్ కి వచ్చి మరీ బర్త్ డే విషెస్ చెప్పేంత అభిమానం విదేశాల్లోనూ సంపాదించారు. ఈ నేపథ్యంలో తాజాగా నేచురల్ స్టార్ నాని కూడా విదేశీ మార్కెట్ పై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. సాధార ణంగా తెలుగు హీరోల సినిమాలన్నీ అమెరికాలో రిలీజ్ అవుతుంటాయి. ఇదేం పెద్ద విశేషం కాదు. అమెరికాలో తెలుగు రాష్ట్రాల అభిమానులు ఎక్కువగా ఉంటారు కాబట్టి అక్కడ ప్రతీ తెలుగు సినిమా రిలీజ్ అవుతుంది. సూపర్ స్టార్ మూవీ అరుదైన రికార్డ్ కాబట్టి అమెరికాలో తెలుగు సినిమా రిలీజ్ అయినా ఇండియాలో రిలీజ్ అవుతన్నట్లే ఉంటుంది. అయితే తొలిసారి నాని కూడా జపాన్ వెళ్తున్నాడు. నాని హీరోగా వివేక్ ఆత్రేయ తెరకెక్కించిన 'సరిపోదాం శనివారం' చిత్రాన్ని ప్రేమికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జపాన్ లో ఫిబ్రవరి 14న రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అడ్వాన్స్ బుకింగ్ లు కూడా ఓపెన్ అయ్యాయి. దీంతో ఈ సినిమాని ఎలా రిసీవ్ చేసుకుంటారా? అని నాని సహా టీమ్ అంతా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తోంది. ఇప్పటి వరకూ నాని సినిమాలేవి జపాన్ లో రిలీజ్ కాలేదు. తొలిసారి 'సరిపోదా శనివారం' చిత్రాన్నే రిలీజ్ చేస్తున్నారు. దీంతో నాని మరింత ఎగ్జైట్ మెంట్ లో ఉన్నాడు. ఈ సినిమా తెలుగు నాట మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇందులో ఎస్.జె సూర్య నటన సినిమాకే హైలైట్ గా నిలిచింది. ఈ పాత్ర జపాన్ ఆడియన్స్ కి కనెక్ట్ అయితే తిరుగుండదు. నాని పంట పండినట్లే. ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై దానయ్య నిర్మించిన సంగతి తెలిసిందే.

# ఓటీటీలో నాలుగు రోజులకే పుష్ప2 రికార్డులు

కాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప2 సినిమా రిలీజై రెండు నెలలైంది. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులను నెలకొల్పింది. బాహుబలి2 వసూళ్లను సైతం అధిగమించి పుష్పరాజ్ దూసుకెళ్లాడు. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా నాలుగు రోజుల కిందట ఓటీటీలో స్ట్రీమింగ్ కు వచ్చింది.ని నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కు వచ్చిన పుష్ప2 ఓటీటీలో కూడా రికార్డులను బ్రేక్ చేస్తోంది. పుష్ప2ను స్ట్రీమింగ్ చేస్తున్న సందర్భంగా నెట్ ఫ్లిక్స్ తన అఫీషియల్ ఇన్‌స్టా అకౌంట్ బయోను కూడా మార్చేసింది. దిస్ పేజ్ అండర్ పుష్ప రూల్ అని క్యాప్షన్ ఇవ్వగా, దీంతో పుష్ప రాజ్ నెట్ ఫ్లిక్స్ నే రూల్ చేస్తున్నాడని బన్నీ ఫ్యాన్స్ తెగ సంబరపడిపోయారు. గేమ్ ఛేంజర్ ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్ ఇదిలా ఉంటే ఈ సినిమా మొదటిగా థియేటర్లలో 3 గంటల 21 నిమిషాల నిడివితో రిలీజైంది. తర్వాత మరో 25 నిమిషాల నిడివిని జోడించి మొత్తం 3 గంటల 46 నిమిషాల నిడివితో పుష్ప2 రీలోడెడ్ వెర్షన్ అని రిలీజ్ చేశారు. నెట్ ఫ్లిక్స్ లో రిలీజ్ చేసింది కూడా ఆ రీలోడెడ్ వెర్షనే. తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతున్న పుష్ప2 నెక్స్ట్ లెవెల్ వ్యూస్ తో దూసుకెళ్తుంది. ఈ సినిమా వెస్ట్రన్ ఆడియన్స్ ను కూడా ఆశ్చర్యపరుస్తూ, ఏడు దేశాల్లో నెం.1 స్థానంలో దూసుకెళ్తుంది. గ్లోబల్ నాన్ ఇంగ్లీష్ సినిమాల విభాగంలో పుష్ప2 నాలుగు రోజుల్లోనే 5.8 మిలియన్ల వ్యూస్ తో రెండో స్థానంలో ఉండి, తెలుగు సినిమా స్థాయిని మరింత పెంచింది. సుకుమార్ గ్రిప్పింగ్ కథనం, యాక్షన్ సీక్వెన్స్ ల వల్లే ఈ రేంజ్ లో వ్యూస్ పెరుగుతున్నాయని అంతా భావిస్తున్నారు. నాలుగు రోజులకే పుష్ప రాజ్ రూల్ ఈ రేంజ్ లో ఉంటే మరో వారానికి ఇంకా ఏయే రికార్డులను బ్రేక్ చేస్తాడో అని అంతా భావిస్తున్నారు. రష్మిక మందన్నా హీరోయిన్ గా నటించిన ఈ ్ కీలక పాత్రల్లో కనిపించారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**